Reg. No. M. 4479.

విడివర్తిక 3 అణాలు

# ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO.

WEEKLY EDITION

Vol. 36. | Andhra Patrika Madras, Sunday, 13-2-44. స్వభానుసం॥ మాఘ బ॥ చవితి | No. 23

## ప్రతిష్ఠంభనా పరిష్కారానికి చర్చిల్ ప్రయత్నం

### మంత్రివర్గ సభ్యులలో సంప్రతింపులు జరుగుచున్నవి

### ఆగస్టు తీర్మాన ఉపసంహరణలేకనే నాయకుల విడుదల

లండన్, ఫిబ్రవరి 11:—

చర్చిల్ ఇటీవల ఇండియా సమస్యను బ్రిటిషుమంత్రివర్గ సభ్యులందరితోనూ చర్చించెనట. భారతీయుల సహకారమునుపొందుటెట్లు అను విషయము ఇందు ప్రాధాన్యం వహించిందని తెలియుచున్నది.

ఆగస్టు తీర్మానం ఉపసంహరించుకోవలసిన అవసరంలేకనే కాంగ్రెసునాయకుల విడుదల జరుగవచ్చుననే సూచన ఆలోచనలోనున్న అంశములలో ఒకటనికూడా ఊహింపబడుచున్నది.

యుద్ధసమయంలో తాత్కాలిక జాతీయ ప్రభుత్వం, వైస్రాయికి బాధ్యతవహించి ఉండులాగున ఏర్పడుతుంది. రాష్ట్రాలలో తిరిగి ప్రజాప్రభుత్వములు నెలకొల్పబడతవి.

యుద్ధానంతర వ్యవస్థ విషయమై భారతీయులు బ్రిటిషువారు చేసే వాగ్దానాన్ని అంగీకరించి బ్రిటనుకు సహాయంచేయవలసి వుంటుంది.

వసంతఋతువులోపున లండనులో డొమినియను ప్రధానుల సభ జరుగుతుంది. ఆలోపుననే బ్రిటిషు ప్రభుత్వం పైన తెల్పినపద్ధతిని కొన్ని సూచనల చేయునని తెలియుచున్నది.

భారతరాజకీయప్రతిష్ఠంభనను తొలగించడానికి క్రొత్తగా ప్రయత్నములు జరుగుతవనీ, ఇండియాపట్ల బ్రిటిషువైఖరిలో మార్పు రాగలదనీ వదంతులు యిప్పటికీ ప్రబలివున్నవి.

చర్చిల్ ఇంగ్లండుకు తిరిగివచ్చినతర్వాత మంత్రిమండలి సభ్యులతో ఒక్కొక్కరితో వేర్వేరుగా ఇండియాసమస్యను చర్చించెనట. జపానుపైకి మిత్రమండలి దూకనున్న యీ సమయంలో ఇండియా సంపూర్ణ సహకారం లభ్యంకాగల మార్గం ఆ సంప్రదింపులలోని ముఖ్యాంశమని తెలుస్తున్నది.

ఆగస్టు తీర్మానపు ఉపసంహరణ అవసరం లేకుండానే కాంగ్రెసునాయకుల విడుదల జరగవచ్చుననే సూచన క్రొత్తగా ఆలోచించే అంశములలో ఒకటని భావింపబడుతున్నది. యుద్ధానంతరం రాజ్యాంగప్రణాళిక ననుసరించి సర్వపక్షములకు సమ్మతమైన రీతిని భారతదేశానికి స్వాతంత్ర్యప్రదానం జరుగునని బ్రిటన్ చేసే వాగ్దానాన్ని భారతీయులు అంగీకరించవలెను. ఇది రెండవ అంశం.

ఇటీవల శ్రీమతి సరోజినీదేవిపై ఇండియా ప్రభుత్వం విధించిన ఆంక్షలు ఇక్కడివారిని చాలా కలవరపెట్టినవి. ఆ ఆంక్షల మూలాన పైని చర్చించిన అంశములందు మార్పేమీరాలేదు. ఇక్కడ వసంతంలో డొమినియనుప్రధానుల సభ జరిగేలోపుగా, పైని చెప్పిన అంశముల సందర్భమై బ్రిటిషు ప్రభుత్వం స్పష్టంగా కొన్ని సూచనలు చేస్తుందని తెలుస్తున్నది. ఆ సభలో ఇండియా ప్రతినిధులు వెళ్లి మాట్లాడవలెనని ప్రభుత్వం సంకల్పించివున్నది.

భారత పారిశ్రామిక ఆర్థిక పునరుద్ధరణలో ఇండియా-బ్రిటన్ ఒండొరులకు తోడ్పడేటందుకు పునాదులు వేయడానికని త్వరలో ఒక బ్రిటిషు పారిశ్రామిక బ్యాంకర్ ముఖ్యుల కమిటీని ప్రభుత్వం ఇండియాకు పంపవచ్చును. ఆర్థికంగా భారతపురోభివృద్ధికి దేశీయరాజకీయవ్యవహారం చక్కబడవలెను అవసరం. చక్కబడుతుందనే ఆశిస్తూ, ఆకమిటీని పంపేటందుకు బ్రిటిషు ప్రభుత్వం పూనుకున్నది. బహుశా సర్ జార్జి షుస్టర్ ఆ కమిటీకి అధ్యక్షుడుగా వుంటాడు.

## పోలెండ్ సమస్య

### చర్చిల్‌కు స్టాలిన్ లేఖ

లండన్, ఫిబ్రవరి 11:—

చర్చిల్, స్టాలినుకు మధ్య పోలండు విషయమై ఉత్తర ప్రత్యుత్తర కర్మకాండ కొంత జరిగినట్లు రాయిటర్ విదేశాంగవ్యవహార విలేఖరి గట్టిఅనుమానం. పోలండు సంగతి చర్చకు తెచ్చి చర్చించక, అతిరహస్యంగా విదేశాంగశాఖల మంతనముల పొలిమేరలలోనే దీనిని వుంచవలెనని వివిధ ప్రభుత్వములు తాపత్రయ పడుతున్నట్లు తోస్తుంది.

పోలండు ప్రభుత్వం మార్షల్ స్టాలిను లేఖను శ్రద్ధతో పరిశీలించి బ్రిటిషు ప్రభుత్వంతో సంప్రదింపులు ఇకపైన సాగిస్తుందని అంటున్నారు.

చర్చిల్ స్టాలినుకు వ్రాసినలేఖను ఆర్చిబాల్డ్ క్లార్క్ స్వయంగా మార్షల్ స్టాలినుకు అందజేసినా డని భావిస్తున్నారు. ఈ సంగతి పోలండు ప్రభుత్వానికి తెలియజేయబడినదట.

## ఫిన్లాండు - రష్యా సంధి

స్టాకుహోమ్, ఫిబ్రవరి 11:—

ఫిన్నిష్ సోషల్ డెమొక్రాటిక్ పార్టికి చెందిన ఫిన్లాండు పార్లమెంటు సభ్యులు కూడి, సంధికి రష్యాకోరిక లెట్టివో తెలుసుకోవలసిందని ఆక్సింగ ప్రధానమంత్రి టానర్ గారిని కోరినట్లు తెలుస్తున్నది.

## సురేశవైద్యపై చర్య

లండను, ఫిబ్రవరి 11:—

భారతీయులు యుద్ధములో ఐచ్ఛికముగా సహాయపడుచున్నందున నిర్బంధసైనికసేవ నిరాకరించిన భారతీయ పత్రికా రచయిత శ్రీ సురేశవైద్యగారి అపీలు వీగిపోయిన కారణమున వారిమీద సైనికాధికారులు యెట్టిచర్య తీసుకోనట్లు చూడాలని కార్మికసభ్యుడు జేమ్సు మాస్టర్‌గారు కామన్సు సభలో భారత కార్యదర్శి అమెరీగారిని కోరెదరు.

## టర్కీ కలిసిరాదు

### టర్కీ, మిత్రమిలిటరీపెద్దల ఇటీవలి సంప్రదింపుల తాత్పర్యం

కైయిరో, ఫిబ్రవరి 11:—

టర్కీ మిత్రమండలికి తన భూభాగంపై విమానాశ్రయం లిచ్చదని తెలుస్తున్నది. ఇటీవల అయిదు వారాలుగా టర్కీ, మిత్రరాజ్య మిలిటరీ అధిపతులమధ్య సంప్రదింపులు జరిగినవి.

పోర్చుగల్ అజోర్సు దీవులలో మిత్రమండలికి వసతులు కల్పించినట్లే, టర్కీ కూడా సహాయపడుతుందని ఆశించారు కైయిరోసభల అనంతరం అనుకున్నారుగాని అది కుదురలేదు.

ముఖ్యంగా నాలుగు అంశములలో ఉభయపక్షములకును భిన్నాభిప్రాయములు ఉదయించినట్లు రాయిటర్ ప్రత్యేకవిలేఖరి తెలియజేస్తున్నాడు.

మొదటివిషయం జర్మనులుగనుక టర్కీపైకి రూకితే టర్కీ ఎదుర్కొనవలసిన ప్రమాదపు పరిమితి. ఇస్తాన్‌బుల్ ఇత్యాది ముఖ్యనగరముల కాపుదలకు అవసరమైన వైమానికసంరక్షణ ఎంత? అన్నది రెండవ అంశం. టర్కీమతం మారిందంటే, రక్షణకవసరమైన యుద్ధపరికర పరిమితి ఎంత? అన్నది మూడవఅంశం. త్రేస్‌లో టర్కీబలములనైనా వుంచడానికి టర్కీమిలిటరీ వ్యవహర్తలు సమ్మతించలేదు, ఇది నాల్గవ విభాజాంశం.

త్రేస్ గాజానీపా మెడవలె వుంటుంది. దానిలో జర్మన్లు 12 దిట్టమైన సైనిక డివిజన్లను పట్టించగలరని టర్కీమిలిటరీ వ్యవహర్తల అభిప్రాయం.

## పాకిస్థాన్ అంటే నాకు భయంలేదు

బెంగాలు, ఫిబ్రవరి 11:—

నేటిదినం ఇచ్చట జరిగిన బహిరంగ సభలో సి. రాజగోపాలాచారిగారు ఉపన్యసించుచు ఇట్లు చెప్పిరి:—

పాకిస్థాన్ అంటే నాకు భయంలేదు. భారతదేశమునకు స్వాతంత్ర్య మివ్వబడిన సోవియటు యూనియనులోని రాష్ట్రాలవలెనే భారతదేశం పది ప్రత్యేకరాజ్యాలుగ విభజింపబడినను చిక్కు యుండదు. హిందువులు మహమ్మదీయులు భిన్నమతాలకు చేరినవారైనను సాంఘిక విజ్ఞానవిషయములందు ఒకటే సాంప్రదాయములు గలవారై యున్నారు. ఎన్నో సంవత్సరముల నుండి భారతదేశంలో ఈ రెండు మతాలవారు కలసిమెలసి జీవించుచున్నారు.

## గవర్నరుజనరల్ నియామకం

### శాసనసభలచే జరగాలి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:—

బెంగాల్ గవర్నరును తొలగించుకోవలెనని బ్రిటిషుప్రభుత్వాన్ని కోరే ఒక తీర్మానాన్ని జి. యస్. మౌలీలాల్‌గారు స్టేటుకౌన్సిల్‌లో ప్రతిపాదించబోతారు.

గవర్నర్లను రాష్ట్రశాసనసభలు మునిసిపాలిటీలు జిల్లాబోర్డులు కలిసి, గవర్నరు జనరల్‌ను భారత, రాష్ట్రీయశాసనసభలు కలిసి నియామకం చేయవలెనని సూచించే ఒక తీర్మానాన్ని కుమార శంకరరాయ్ చౌదరిగారు ప్రతిపాదించబోతారు.

## గుడివాడ హైస్కూల్

గుడివాడ, ఫిబ్రవరి 12:—

గుడివాడబోర్డు హైస్కూలు రజతోత్సవ కార్యక్రమం నేడు అతివైభవోపేతంగా చక్కగా అలంకరింపబడిన మంటపంలో ప్రారంభమైనది. మంటపం ప్రేక్షకులతో క్రిక్కిరిసి పోయింది. విద్యార్థులు హెడ్ మాస్టరును పురవీధులలో ఊరేగించి ఉత్సవ మంటపానికి తీసికొనివచ్చిరి. ప్రాతవిద్యార్థు లనేకులు ఊరేగింపులో పాల్గొనిరి. ఉత్సవ సందర్భములో పూర్వ విద్యార్థులకు, బందరు వై. యం. యం. జట్టులమధ్య జరిగిన బ్యాడ్మింటను పోటీలో పూర్వ విద్యార్థులు గెలిచిరి.

## అమెరికా కిచ్చిన కిరసనాయిలు గనులు

న్యూయార్కు, ఫిబ్రవరి 11:

రోజు 1 కి 3½ లక్షల పీపాల కిరసనాయిలును ఉత్పత్తిచేయగల బ్రహ్మాండమైన కిరసనాయిలు శుద్ధీకరణ ఫ్యాక్టరీ హైఫా వద్ద (మధ్యధరాసముద్రతీర ప్రాంతమందు) అమెరికావారిచే యేర్పాటు చేయబడుచున్నదని న్యూయార్కుటైమ్సు వ్రాసింది.

### రూజువెల్టు అంగీకారం

సౌదీ అరబియానూనెగనులనుంచి మధ్యధరాసముద్ర ప్రాంతంవరకును నెలకొలుపుతున్న కిరసనాయిలు రవాణా వ్యాపారం సాగించుట విషయములో ప్రెసిడెంటు రూజువెల్టు తన అంగీకారమును తెలియజేసెను. అమెరికాలోని నూనెసప్లయి తగ్గినదనే విషయం ఒక రాజకీయ వ్యవహారసమస్య కానేకాదు. టెహరానులో జరిగిన రూజువెల్టు, చర్చిలు, స్టాలిను, సమావేశంలో అంతర్జాతీయ నూనెవ్యాపార విషయం మేము చర్చించలేదు. ఇంగ్లండునుంచి ఒక బ్రిటిషు ప్రతినిధివర్గం యీ విషయమై అమెరికాకు వచ్చుచున్నదనే సంగతి నాకు తెలియదు.

## నాజీ సేనలకు హిట్లరు ఉత్తరువు

లెనినుగ్రాడు, ఫిబ్రవరి 11:—

'ప్రతి స్థావరమును సంరక్షించుట అత్యవసరము' అని ఉద్బోధించుచు హిట్లరు ఉత్తర రష్యాలోని జర్మను సేనానులందరికి ప్రత్యేకముగ ఉత్తరువులు పంపిరి.

కడచిన జులైలో రష్యనులు విజృంభణ ప్రారంభించినది మొదలు జర్మను సేనలకు కలిగిన అపజయ పరంపరల ఫలితంగ రష్యాలోని అన్ని రంగాలలోను జర్మనుల యుద్ధతంత్రం పూర్తిగ మారిపోయినదనియు, జర్మనుసేనలు సంరక్షణ కార్యములకే ప్రాధాన్య మొసగుచున్నవనియు ప్రస్తుతం జరుగుచున్న యుద్ధం: 1914-18 సంవత్సరములనాటి స్ట్రెంచీల యుద్ధమును పోలియున్నవని యు రూటరు విలేఖరి వ్రాయుచున్నాడు.

## జపానువారి వశంలోని భారతఖైదీలు

### అమెరీ ప్రత్యుత్తరం

వెస్టుమినిస్టరు, ఫిబ్రవరి 11 :—

జపానువారి వశంలోని యుద్ధఖైదీలను ముఖ్యంగా భారతీయులను జపానీయులేవిధంగా హింసిస్తున్నారనే సంగతి భారతీయులకు తెలుసునాయనే ప్రశ్నకు అమెరీగారు యీదినం కామన్సుసభలో ప్రత్యుత్తర మొసగుచూ యిట్లు చెప్పిరి: యుద్ధఖైదీలను, సివిలియను నిర్బంధితులను జపానువారు ఏవిధముగా హింస పెట్టుచున్నారో తెలుపుతూ భారతప్రభుత్వం జనవరి 28 వ తేదీని ఒక ప్రకటన చేసినది. జపానులో ఖైదీలుగా నున్నవారిలో భారతీయులే ఎక్కువ సంఖ్యయై యున్నారనే సంగతికూడ అందు తెలిపిరి. ఎందరు భారతఖైదీలు ఎట్టిబాధలు పడుచున్నారనే సమాచారములను వివరముగా ప్రభుత్వం అపుడపుడు ప్రకటించియే యున్నది.

## రష్యా బల్గేరియా సంబంధాలు

### వర్తకపుటొడంబడిక బహుశా జరుగును

జ్యూరిక్, ఫిబ్రవరి 11:—

రష్యా, బల్గేరియాల మధ్య ఒక వర్తకపుటొడంబడిక త్వరలో సంతకమగుటకు వేచియున్నట్లు యీ దినం సోఫియా నుండి విశ్వసనీయమైన వార్త తెలుస్తున్నది.

## బర్లిన్‌పై విమానదాడి

లండన్, ఫిబ్రవరి 11:—

ఆర్. ఏ. యఫ్. విమానాలు నిన్నరాత్రి బర్లిను పశ్చిమ జర్మనీలమీద బాంబులు పడవేసెను. విమానాలన్నీ భద్రముగా తిరిగి వచ్చెను.

అమెరికను గాలికోట విమానాలు యీ దినం నూతిపూట ప్రాంతంపొగ్గును బాంబు చేసెను.

లిబరేటరు బాంబర్లు ఉత్తర ఫ్రాన్సు కోస్తా లక్ష్యములమీద దాడి చేసెను.

## కారోసిటోవద్ద సంకుల సమరం

### కాసినోలో మిత్రసేనల పురోగమనం

ఆల్జీర్సు, ఫిబ్రవరి 11:—

ఆంజియోవద్ద జర్మనుసేనలు ఇటీవల చాలా ఉగ్రతంగా విజృంభించి ఎదురుదాడి సాగించినవి. మిత్రసైనిక శ్రేణిని భేదించుటకు వీలైన ప్రదేశాలు పరిశీలించు నిమిత్తమై కొంత త్రీవ్రత చూపించి పోరాడెను. కాని, యిప్పుడు జర్మనుసేనల ధాటి కొంత వరకు తగ్గినది. మిత్రసేనలే విజృంభించినవి. కారోసిటో ప్రాంతంలో ఉభయసేనలకు సంకులసమరం తీవ్రంగా జరుగుచున్నది. తుపాకీ సన్నీలతోను, చేతిరంగులతోను ఉభయపక్ష సైనికులు కలియబడి పోరాడుచున్నారు. ఏప్రిలియాప్రాంతంలో అమెరికనుసేన తిరిగి దండయాత్ర సాగించినది.



### కాసినోయుద్ధం అత్యుగ్రంగాఉంది

కాసినోవద్ద జరుగుచున్న యుద్ధం అత్యుగ్రముగా నున్నదనియు, రష్యాయుద్ధరంగములలోని పోరాటంకూడా ఇంత దారుణంగా లేదనియు జర్మను మిలిటరీ అధికారులు చెప్పుచున్నారని నేషు జర్మను రేడియో ప్రకటించెను. కాసినోనగరంలోని పాదిరీగుడిలోకూడా జర్మనులు తమ ఫిరంగులను ఏర్పాటుచేసియున్నారని ఆల్జీర్సు రేడియో ప్రకటించెను. కాసినోనగరము వద్ద జరుగుచున్న యుద్ధం చాలా కఠినంగా ఉంది. ఒక్కొక్కభవనం ఆక్రమించడానికి ఒక్కొక్క పోరాటం జరుగుచున్నది. మిత్రసేనల పురోగమనం భవనముల ఆక్రమణతో సాగుచున్నది. అమెరికనుసేన మరొక భవనములను ఆక్రమించెను. భవనములను ఆక్రమించుటలో కూడా గది తర్వాత గదిచొప్పున ఆక్రమించుచున్నది. 9 రోజులనుండియు అట్టే కొండవద్ద జర్మనులు స్వస్థానరక్షణార్థమై పోరాడుచునే యున్నారు. కాసినోకు మైలున్నర పడమరగా నున్న ఆల్బనేటా పర్వతము వద్దకుంచి జర్మనులు తీవ్రమైన తిరుగుదాడి చేసిరి. టెర్రెస్లీకి తూర్పుగా నున్న కొన్ని స్థావరములమీదకు కూడా జర్మనులు తిరుగుదాడి సాగించిరి. ఇది కాసినోకు యీశాన్యంగా ఉంది.

## సర్వపక్ష సమావేశం

### మాలవ్యాజీ ప్రయత్నం

ఢిల్లీ, ఫిబ్రవరి 12:

ప్రతిష్ఠంభనా పరిష్కారమునకై దేశంలోని వివిధ రాజకీయ పక్షముల ప్రతినిధులను సమావేశ పరచవలెనని మాలవ్యాజీ వ్రాసిన లేఖను నేషనలిస్టుపార్టీ కార్యదర్శియగు రామరత్న గప్తాగారు పరిశీలించి అందుకొరకై బొంబాయిలోని నాయకప్రముఖులతో కలిసికొని మాట్లాడుటకై బొంబాయికి పోవుచున్నారు. మాలవ్యాజీని కలిసికొనుటకై రాబోవు వారం అలహాబాదుకూ పోవుచున్నారు.

## అమెరికా అధ్యక్షస్థానానికి ఎన్నికలు

### రిపబ్లికన్ పార్టీ తరఫున విల్కీ ప్రచారం

వాషింగుటను, ఫిబ్రవరి 11:—

ఈ సంవత్సరం అమెరికా అధ్యక్ష ఎన్నికలలో రూజువెల్టును ఓడించడానికి విల్కీగారు తమ ప్రచారమును సాగించుచున్నారు. ఈ ప్రచార సందర్భంలో ఉపన్యసించుచూ 1944 అంతంలో అక్షరాజ్యాలతో యుద్ధం పూర్తి కావాలి. రాబోవు కొలదిమాసాలు మనకు తీవ్ర పరీక్షాసమయంగా వుంటాయి. రిపబ్లికను పార్టీవారు ఈ బాధ్యతల నన్నింటినీ శిరసావహించడానికి రిపబ్లికనుపార్టీ ఒక్కటే అందుకు సిద్ధంగా వుంది.

"అమెరికా చేయవల్సినయుద్ధం అమెరికన్ మిత్రులే చేస్తారని, అమెరికా అప్పుడు అనడం లేదు. అమెరికా అట్టి అభిప్రాయంలో వున్నదనుట పద్ధ అబద్ధం, 25 లక్షల అమెరికన్ సైనికులు, యుద్ధరంగాల్లో పోరాడుచు ఈ మాట అబద్ధమని ఋజువు చేయుచున్నారు. రిపబ్లికన్ పార్టీవారు అమెరికా రాజ్యప్రభుత్వాధికారాన్ని వహించినట్లయితే ఏవిధమైన రాజకీయపక్షపాతమానాలతో సమిత్తం లేక యుద్ధాన్ని సాగిస్తారు. యుద్ధరంగాల్లో పనిచేయుచున్న అమెరికన్ సైనికులకు చేయూతగా రిపబ్లికన్‌పార్టీ వ్యవహరిస్తుంది."

## టాంగు బజారు పునరాక్రమణ

ఢిల్లీ, ఫిబ్రవరి 11:—

అరకాను ప్రాంతంలో మాయికు పర్వతశ్రేణికి తూర్పుగా తీవ్రపోరాటం జరుగుచున్నది. టాంగుబజారునుంచి జపానుసేనలను తరిమివేసి దానిని మిత్రసేనలు తిరిగి ఆక్రమించెను.

టిడ్డిం ప్రాంతంలో గత కొలదిదినముల నుండియు జరుగుచున్న పోరాటంలో జపాను సైనికులకు చాలా నష్టము కలుగుచున్నది.

హూకాంగు లోయలో సైనికపటాలములు చురుకుగా పనిచేయుచున్నవి. టాంగోవద్ద ఒక జపాను పటాలము ఉంటే దానిని తరిమివేసెను.

## అస్సాం మాజీప్రధాని అస్వస్థత

కలకత్తా, ఫిబ్రవరి 11:—

అస్సాం మాజీ ప్రధానియగు గోపీనాథ బార్డోలీగారు వైద్యచికిత్సకై కలకత్తా వచ్చిరి. వీరి కళ్లకు, పళ్లకు జబ్బుచేసినది. గుండె జబ్బుకూడా ఉన్నది.

## ఇండియన్ ఎయిర్‌ఫోర్సుకు రెక్రూట్‌మెంటు

విజయవాడ, అసిస్టెంటు టెక్నికల్ రెక్రూటింగు ఆఫీసరుగారు (ఎయిర్‌ఫోర్సు) విమానదళంలో ఖాళీలేర్పడిన పనులకు తర్ఫీదు పొందగోరు అభ్యర్థులను సందర్శించి రెక్రూటుచేసుకొనుటకు, ఫిబ్రవరి మాసమున ఆయా పట్టణములందు పర్యటన మొనర్చెదరు.

ఫ్లైట్లెస్ ఆపరేటర్లు — స్టయిట్ మెకానిక్కులు
యిన్‌స్ట్రుమెంట్ రిపేరర్లు — షీట్ మెటల్ వర్కర్లు
అప్పర్లర్లు — సువాస్తాలు
యెలెక్ట్రీషియనులు — ఫోటోగ్రాఫర్లు వగైరా

| పట్టణాలు | సందర్శించు స్థలము | తేదీలు |
|---|---|---|
| బెజవాడ | ట్రావెలర్సు బంగళా | ఫిబ్రవరి 16, 17 |
| రాజమండ్రి | ,, | ,, 18, 19, 20 |
| కాకినాడ | ,, | ,, 21, 22, 23 ఉ॥ |
| విశాఖపట్టణము | ,, | ,, 24, 25, 26 ఉ॥ |
| విజయనగరము | ,, | ,, 27, 28 |

అభ్యర్థులు తమ విద్యా కడపర యోగ్యతాపత్రములతో హాజరు కావలెను. 18 మీదటు 38 సం॥ల లోపు వయస్సు గల పురుషులు అర్హులగుదురు.

వ్యాపారస్థులకు వైభవము

లాభకరమైన తరుణము

పెనలు, కండులు, మినుములు, అముదాలు, పత్తిగింజలు, మిర్చి, నువ్వులు, దూది, చేరుశనగ పప్పు, జనపనార, అముదం పిండి, చేరుశనగ పిండి, నువ్వుల తెలగపిండి, అముదం, చేరుశనగ నూనె

విక్రయదారులు:

మాగంటి అంకినీడు అండ్ కంపెనీ

జనరల్ మర్చంట్సు & కమిషన్ ఏజంటు, వరంగల్, (వైజాగ్)

కథలు - గాథలు

# పంచతంత్రంకథలదిగ్విజయం

శ్రీ దిగవల్లి వేంకటశివరావు

పంచతంత్రమును ఆధారపరచుకొని రచింపబడిన గ్రంథము హితోపదేశము. అంగ్లంలో మహాప్రచారంపబడిన నలభైయాడు కథలలో ఇరవైయైదు పంచతంత్రములోనివే ముఖ్యంగా పంచతంత్రములోని మొదటి మూడు పుస్తకములలో నుంచే చాలాకథలు గ్రహింపబడినవి. పులితోలు గప్పుకొన్న గాడిదకథమాత్రమే నాలుగవ పుస్తకంలో నుంచి తీసుకొన్నకథ. అయిదవ పుస్తకంలో నుంచి మూడుకథలు మాత్రమే గ్రహింపబడినవి. పంచతంత్రములోలాగునే ఉపోద్ఘాతంలో ఒకరాజు మూర్ఖులైన తన కుమారులకు విద్యాబుద్ధులు నేర్పడానికి ఒక విద్వాంసుడికోసం వెదుకుతూవుంటే ఒక బ్రాహ్మణుడు తటస్థించి ఈ కథలు చెప్పి వారిని విద్యావంతులుగా చేస్తాడు. అయితే ఈకథలలోని రాజు పాటలీపుత్రరాజు. అతని పేరు సుదర్శనుడు. హితోపదేశము నాలుగుభాగములుగా విభజింపబడింది. మొదటి రెండు పుస్తకముల రచనావిధానమూ పేర్లూ, పంచతంత్రములాగునే యున్నది. కాని రెండవ భాగము ఇందులో మొదటిగా వుంది. మూడవభాగము నాలుగవభాగములకు సంధివిగ్రహము అని పేర్లు. ఈ హితోపదేశమును రచించినవా రెవరో తెలియడంలేదు. ఇది ఇప్పటికి 600 సంవత్సరాలకు పూర్వమే దేశంలో ప్రచారంలో వుంది.

### పంచతంత్రకథల దిగ్విజయము

పుష్పపత్రాదులు మానవులలాగ చరించేటట్లు వర్ణింపబడిన నీతికథలసంపుట మొకటి క్రీ. శ. 6-వ శతాబ్దము (500) ఆ ప్రాంతములో హిందూదేశంలో ప్రచారంలో వుండేది. క్రీ. శ. 531—579 మధ్య పారశీక దేశాన్ని పరిపాలించిన సస్సానియన్ వంశరాజైన ఖుస్రూ అను మర్వన్‌కోసికైన ఈ కథలకు బర్జోయ్ అనే పారశీక వైద్యుడొకడు పహ్లవీ అనేక ప్రాచీన పారశీకభాషలోకి అనువదించాడు. పైన చెప్పిన మాతృకగాని ఈ పారశీక తర్జుమాగ్రంథంగాని ఇప్పుడు కనబడడంలేదుగాని ఈ పారశీక తర్జుమాలోనుంచి సిరియా అరబ్బీ భాషలలోకి చేయబడిన అనువాదములుమాత్రము కనబడుచున్నవి.

క్రీ. శ. 570 ఆ ప్రాంతములో అరబ్బీ దేశమునకు పశ్చిమోత్తరముగా నున్న సిరియాదేశపుభాషలోకి "కలీలగ్, దమనగ్" అనే పేరుతో ఈకథలు అనువదింపబడినవి. దీని వ్రాతప్రతి క్రీ. శ. 1870 లో బయల్పడగా ఇది 1876 లో అచ్చొత్తించబడినది. మహమ్మదీయ మతాన్ని స్వీకరించి క్రీ. శ. 760 లో చనిపోయిన పారశీక డాక్టరు పహ్లవీభాషలోనుంచి ఈ కథలను అరబ్బీభాషలోకి అనువదించాడు. ఇది పిల్పే (Pilpay) విరచితమైన కలీలహ్ దిమ్నహ్. నీతికథలు. అని ప్రసిద్ధిచెందింది. ఈ తర్జుమాలో బిద్‌బహ్ అనే బ్రాహ్మణ విద్వాంసుడైనఒక రాజునుపన్నార్థములనికి త్రిప్పినట్లు చెప్పబడినది. ఈ బిద్‌బహ్ అనే శబ్దములోనుంచి విద్యాపతి అనే సంస్కృత పదంలోనుంచి పహ్లవీభాషద్వారా ఏర్పడిన వికృతి యని శబ్దశాస్త్రజ్ఞులు కనిపెట్టారు. సంస్కృతములో విద్యాపతియనగా విద్వాన్ వేత్తయని అర్థము. ఈ బిద్‌బహ్ అనేశబ్దములోనుంచే ఇటీవలి బిద్ పెయ్, బిల్ పే, అనేశబ్దాలు పుట్టినవి. అందువల్ల పిల్పే విరచితమనే మాటలోని 'పిల్పే' ఒక గ్రంథకర్త కాడు.

ఈ అరబ్బీభాషలోనుంచి ఐరోపా ఖండంలోని వివిధదేశభాషలలోకి ఈకథలు అనువదింపబడినవి. క్రీస్తుశకము 1000 లో ముస్లిం సిరియాభాషలోకి, 1180 లో గ్రీసుభాషలోకి, 1250 లో పారశీకభాషలోకి, 1251 లో స్పెయినుదేశపుభాషలోకి 1250 లో యూదుల హిబ్రూభాషలోకి అనువదింపబడినవి.

హిబ్రూ భాషనువాదములో నుంచి జాన్ ఆఫ్ కాపువా అనే అతడు 1270 లో Directorium Humanae Vitae అనే పేరుతో ల్యాటిన్ (ఇటలీదేశపుసంస్కృతి) భాషలోకి అనువదించాడు. ఈ గ్రంథము 1480 ప్రాంతములో అచ్చువేయబడింది.

జాన్ ఆఫ్ కాపువా అనే యతడు రచించిన గ్రంథంలో నుంచి జర్మనీలో నట్టెంబర్గు ప్రభువైన డ్యూక్ ఎబర్ హార్ట్ కోరకపైన "Das Buch der Byspel der Aeseen Wysen" అనగా పూర్వఋషుల నీతికథల పుస్తకము అనే పేరుతో జర్మనీభాషలో రచింపబడి 1481 లో ముద్రింపబడినది. ఇది 1483—1485 మధ్య ఉల్మ్ (ulm) లో నాలుగుమార్లు ముద్రింపబడి ప్రకటింపబడినది. 1592 నాటికి పదమూడు సార్లు అచ్చుపడినది. దీనివల్ల 15, 16 శతాబ్దాలలో ఈ కథలు ప్రజల యాదరణ కెంతగా పాత్రమైనవో గ్రహించవచ్చును. పైన చెప్పిన డైరెక్టోరియమ్ అనే ల్యాటిన్ అనువాదంలో నుంచి ఇటాలీదేశపువాడుకభాషైన ఇటాలియనులోకి అనువదింపబడి వెనీసునగరంలో 1552 లో ముద్రింపబడింది. ఈతర్జుమాలోనుంచి సర్ థామస్ నార్త్ గారు 1570 లో ఇంగ్లీషు భాషలోకి అనువదించారు. ఇలాగ ఒక భాషలో నుంచి ఒకభాషలోకి ఐదుసార్లు అనువదింపబడి హిందూదేశపు గ్రంథము చెయ్యి సంవత్సరాలకు ఇంగ్లాండు చేరింది.

ఈ ప్రకారంగా వివిధభాషలలోకి వ్యాపించడంలో ఈ కథలలో కొన్నిమార్పులు జరగడంలో ఆశ్చర్య మేముంది? 1678 లో ప్రకటింపబడిన నీతికథల రెండవ ముద్రణము నందు ఫ్రెంచిగ్రంథకర్త యైన లాఫాంటెయిన్ తన గ్రంథంలో చాలా భాగము

[6 వ పేజీ చూడుడు]

పంచమసేనారంగమునందు జర్మన్ దాడుల విజయవంతముగా ప్రతిఘటించిన బ్రిటిష్ సైనికులు

## గ్రంథసమీక్ష

కావ్యకుసుమావళి

[శ్రీకవిరాజహంసలు వేంకటపార్వతీశ్వరకవులు, ప్రకాశకులు, ఆంధ్రప్రచారిణీ లిమిటెడ్ రాజమండ్రి]

తెనుగు సాహిత్యమును జాగ్రత్తగా చూచుకుంటూపోతూంటే పాతకూ కొత్తకూ సమన్వయస్తులుగా వేంకటపార్వతీశ్వరకవులు కనిపిస్తారు. వీరి చేర ఒకయుగానికి యుగమే ఉన్నది. మధురమధురంబయిన తెనుగున పరమమనోహరపంచమస్వరంతో దివ్యగానం చేసినవారు ఈకవులు. ఏనాడో ఈకవి ద్వయం ఖండకావ్యాలు కావ్యకుసుమావళి పేర సంగ్రహితమైనవి. నేడు తిరిగి వారివిష్టి పూర్తి సందర్భములో ముద్రణం అయింది ఆనాటివీ, ఆకుపవాతివీ అన్నీ చేర్చినారు. ఏ కాంతసేవ, బృందావనమువినా.

పట్టెందాన్నల్లా బంగారంచేసే గుణంవీరి కవితకు మొదటినుంచీ. "వీరికావ్యం చదివినప్పుడు, తెల్లతెల్ల వారగట్ల పెళ్లివారిని ప్రబోధించే గొప్పసన్నాయిపాటఎందుచేతో నాకు జ్ఞాపకంవస్తుంది" అన్నారు. కృష్ణశాస్త్రిగారు, అక్షరాలానిజం. వీరి కావ్యధోరణులు పైపేరున రెండు సంపుటములుగా ప్రకటితమైనవి. ధర చెరి నాలుగురూపాయలు, ప్రతిసాహిత్యప్రేమికుడు భాండాగారమూ అలంకరించవలసినవి సంపుటాలు.

* * *

### నేటి పైనా

[శ్రీ పింగళి పరశురామయ్య, ధర 10 అణాలు. సంస్కృత గ్రంథమండలి వంగల్ బిల్డింగ్స్, పెరంబూరు, మద్రాసు.]

నేడు రాజకీయ జాగరణకు తహతహ ఆరాటం సహజంగా రెచ్చి రెపరెపలాడుతున్నది. సంస్కృతి గ్రంథమండలివారు అదనకుతెగట్లు చక్కని చిన్న గ్రంథములను దేశీయులకు అందిస్తున్నారు. ప్రకృతగ్రంథము సాఫీగా చక్కగా ఎంతో హుందాగా ఉన్నది. క్లుప్తంగా చాలా మంచిమంచి సంగతులు చెప్పబడియున్నవి.

## "నన్నయకు పూర్వపు తెనుగు"

శ్రీ వేటూరివారి ప్రసంగము

తిరుపతి, ఫిబ్రవరి 7:—

శ్రీ. వేంకటేశ్వర సంస్కృత కళాశాలయందు ఆంధ్ర విద్యాభివర్ధినీ సంఘము ఆధిపత్యమున నిన్న శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు "నన్నయకు పూర్వపు తెనుగు" గూర్చి తమ నాల్గవ యుపన్యాసమును చేసిరి. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ పరవస్తు రామానుజస్వామిగారు అధ్యక్షత వహించిరి.

"నన్నయ శబ్దశాసనవిరుదమును గూర్చి, ఆంధ్రశబ్దచింతామణి కర్తృత్వమునుగూర్చి చర్చించిరి. ఆంధ్రశబ్దచింతామణి నన్నయ రచితము కాకేరదని చెక్కు సాధనములచే నిరూపించిరి. క్రీ. శ. 1560 ప్రాంతమున ప్రాకృతకన్నాటాంధ్ర భాషలకు, సంస్కృతమున వ్యాకరణగ్రంథముల రచన జరిగెననియు, నందు బాలసరస్వతి, చెంకూరి లక్ష్మీధరుడు, అప్పయదీక్షితులు ప్రాకృతమునకును, అళంకుడు కర్ణాటకమునకును, ఆంధ్రమునకు బాలసరస్వతియే కారణమును. నన్నయచేర ఆంధ్రశబ్దానుశాసనానుగుణకారికలను రచించిరనియు, ఆంధ్రశబ్ద చింతామణ్యాధర్వణకారికలు ప్రాకృతత్రివిక్రమవ్యాకరణ సూత్రములు ననుసరించి పుట్టినవనియు, త్రివిక్రమ వ్యాకరణ మూలసూత్రములు వాల్మీకి కృతములు కావనియు త్రివిక్రముడే వానిని గూడ రచించెననియు, షడ్భాషా చంద్రికాకారుని మూలమున తత్కర్తృత్వము వాల్మీకి కంటగట్టబడెననియు, తొలుత నీ విషయమును శ్రీ పరవస్తు భట్టనాథస్వామిగారు సూచించిరనియు, అథర్వణకారికలలో వాల్మీకి ప్రాకృతవ్యాకర్తగా చెప్పబడెననియు పయి యపప్రభ క్రీ. శ. 1600ల ప్రాంతమున నేర్పడిన దనుటచే అథర్వణకారికాకర్తకు తర్వాతివాడనుట స్పష్టమని తెల్పిరి. యికమీద వ్యాకరణాంశపరిశీలన పూర్వకముగా చింతామణి నన్నయనాటిది కాదనుటను నిరూపింతు మనిరి.

అధ్యక్షులు వాల్మీకి ప్రాకృత వ్యాకరణ సూత్రకారుడు కాకపోవుటను విపులముగా సమర్థించి యుపన్యసించిరి.

శ్రీ శాస్త్రిగారు నన్నయకు పూర్వపు భాషను గూర్చి ఒక్కొక శతాబ్దికి పూర్వమునకు బోవుచు, రెండువేలేండ్లనాటి భాషాస్థితిని క్రమముగా నుపన్యసింతురు.

కార్యదర్శి యస్. ఎ. నారాయణరావు అధ్యక్షులకు నుపన్యాసకులకును వందనములు తెల్పిరి. (వ్య. వి)

## ఉటంకింపులు

అటునుంచి

### కొట్టుకురమ్మన్నారు

ఆకాలమునందు దారిదోపిడుగాండ్రు మెండుగా నుండిరట. అనేకుల ప్రాణహనములఁ గొనుచుఁ బ్రజలకు మిక్కిలి పీడగల్గించుచున్నయా పక్షెపుదొంగలలో బహుప్రయత్నమున [వాసిరెడ్డి] వేంకటాద్రినాయఁడు మాగ్గురను బట్టించి పరుసగా నిల్పబెట్టి తలలు నఱక దలారుల కనుజ్ఞనొసఁగెనటట! ఒక కొననుండి నఱకఁ బ్రారంభింపబోగా నచ్చటినాండ్రు, ఆటునుండి కొట్టుకొనుచురమ్మని కోరిరట! (కొందఱు నడుకిన తర్వాతఁ దెలియవొడమక పోదని) నాయఁడుగారును నట్లే రెండవ ప్రక్కనుండి యారంభింపఁజేసి నిశ్శేషముగనే సంహరింపించి ప్రజలకు జోరభీతి మాన్పిరట!

—వేటూరి ప్రభాకరశాస్త్రి.

* * *

### ఏకక్రియాద్వ్యర్థకరి

పంటలుపండెడు కాలమున శరదృతువందు సస్యములను నశింపజేయునట్టివియును, పశువులను బాధించునట్టివియు నగు మిడుతలు, దోమలు మొదలగు పుర్యులు వృద్ధికొంది, యుండును, ఆకాలమునందే మతిమను పేరిట మనము దీపావళులను ఆకాశదీపములను బహిర్దీపములను, అఖండదీపములను పెట్టుచుందుము. ఆదీపసమూహములు పై క్రిమికీటకముల నాకర్షించి హతమార్చి సస్యాభివృద్ధికి భద్రపఱుచ ప్రశంసనీయము కాదా? కార్తీకమాసమునందు కడపట జలప్రవాహమున విడువబడు దీపావళి నీటికాలువల నాశయించియుండు కలభముల మారణమునకు దోడ్పడి, సస్యవృద్ధికి హేతువగుట యాశ్చర్యకరమై యున్నది.

పెండ్యాల వేంకటసుబ్రహ్మణ్యశాస్త్రి

* * *

### నెత్తి నెట్టుకుంటూ

ఎంతో భారం నెత్తినపడి, ఎన్నో ప్రమాదాలు ఎదురుచూస్తున్నా చలించక అతి సౌమ్యుంగానూ, సామాన్యంగానూ వుండే ఆ ముస్సోలీనీని చూచినప్పుడు, ఇతరులమాదిరే నేనూ సమ్మోహితుడుకాకుండా వుండలేను. ఇటాలియన్ ప్రజలకు ఏదిమంచి దని అతను అనుకుంటాడో, దాన్నిగురించే అతను సదా ఆలోచించుతూవుంటాడని ఎవరైనా గ్రహించవచ్చును. అంతకుమించిన ఇతర స్వకీయవిచారాలు ఏవీ అతనికిపట్టవు. నేనే ఇటాలియన్‌ను ఐతే తప్పకుండా ముస్సోలీనినీ అంటిపట్టుకుంటాను.

—విన్‌స్టన్ చర్చిల్

# శంకలు-సమాధానాలు

శ్రీ చిలుకూరి నారాయణరావు

"భాషాయజ్ఞము" అనేవ్యాసము ప్రకటితమైన నాటినుంచిన్ని ఆంధ్రదేశములో ఒకవిధమైన సంచలనము బయలుదేరినది. సంతోషము. కాని, అది కార్యరూపముగా పరిణమించక, శంకలతో ఆరంభమయినది. బహుజనప్రయత్నమేకముఖమునకు వచ్చి మహాకార్యము సిద్ధింపవలసివచ్చినప్పు డిట్టిశంకలు సహజములే. వాటికి సమాధానములు చెప్పవలసిన పని నాదన్నది.

### ప్రయత్నాలు

తెనుగుసామెతల నొకచోట చేర్చవలెనే ఉద్దేశము సుమారు నూరేండ్లనుంచీ ఉన్నది. బ్రౌనుదొర కాలమునుంచీ యిట్టి ప్రయత్నాలెన్నో జరిగినవి. కొన్నిపుస్తకాలుపుట్టి మఱుగులోమాడినవి. కొన్నిచిరుర లోనే చిరరకువచ్చినవి. బ్రౌనుదొరకు పూర్వముకూడా కొంతపనిజరిగినది. నేను సేకరించిన తాళపత్రగ్రంథములలో రెండు సామెతలపుస్తకములు దొరకినవి. నలభైయేండ్లక్రిందట ఒక మహనీయుడు వ్రాసుకొన్న నూరు వేయిసామెతలుగల ఒకకాగితపు వ్రాతపుస్తకము నాకుచేరినది. ఇటీవల ఈ విషయమై నాకు తెలిసినంతమట్టుకు నాలుగైదుసామెతల పుస్తకము లచ్చయి ప్రకటితములైనవి. వాటిలో పెద్దబాణిలో మూడు వేల సామెత లుండినవి. ప్రకటితములు కాని ప్రయత్నములలో నామిత్రులు నాళము కృష్ణారావుగారిది గొప్పది. ఇరవైయేండ్ల క్రిందట వారట్టి ప్రయత్నములో వున్నట్టు నాకు తెలుసును. వారు వ్రాస్తూ ఉండిన వ్రాతపుస్తకమును నేను చూచినాను. ఇద్దరును సామెతలనుగురించి ముచ్చటించుకొంటూ ఉండేవారము. కాని, వారి సంగ్రహములో సామెతలే కాకుండా, జాతీయములు మొదలయిన వుండినవి. అన్నీ సుమారు అయిదారువే లుండినట్టు జ్ఞాపకము. నేను రాజమహేంద్రవరము విడిచిన తరువాత వారికీ నాకూ ఈ విషయమై ప్రస్తావనరా లేదు. వారిని తమ సంగ్రహమును నా కివ్వవలసిన దని కోరనలేదు, వారు నాకివ్వను లేదు. ఒకసంవత్సరము క్రిందటివరకూ సామెతలను కూర్చవలెననే దృఢసంకల్పము నాకు కలుగలేదు. ఇంకా ఎందరివలెనో నేనుకూడా కొంచెము కొంచెముగా చేర్చుకొంటూ వచ్చినాను. ఒక ఏడాదిక్రిందట పీఠిలో పోతూ ఉండగా ఒకచక్కని సామెత నాచెవిని పడినది. దానిని విని చకితుడనైనాను. ఎన్నాళ్లనుంచో ఏమూలనో అణగి ఉండిన సంకల్ప మొక్కసారిగా బయటపడినది. నన్ను కాళ్యోత్సాహపరునిగా చేసినది. నాటినుంచి చేటివరకు రాయింబగళ్లు నిద్రాహారములను గణించక పని చేస్తున్నాను. ఈ ప్రయత్నమువల్ల చాలా జబ్బుపడినాను. కాని నా ప్రయత్నమును విడిచేదిలేదు. సాధిస్తానని విశ్వాసమున్నది. దగ్గరపడినాను. ఆంధ్రుల ఆశీర్వాదముంటే ప్రయత్నము కడతేరుతుంది. శ్రీకుమారశర్మగారు వ్రాసినట్టు శ్రీశాళువారి సామెతలు నాకింకా ఉపయోగపడలే దని చెప్పడము మాత్రము ప్రస్తుతాంశము. నామిత్రులు కృష్ణారావుగారు తాము సంగ్రహించిన వాటిని పోల్చుకొన్నారని వినికి. తెనాలిలోని లక్ష్మీపవర్ ప్రెస్సులో అచ్చువేయిస్తామని ఎవరో ఆ గ్రంథమునే కాక శ్రీ చేకూరుమల్లి కామేశ్వరరావుగారు సేకరించిన రెండు మూడువేల సామెతలనుకూడా సంగ్రహించి పై ప్రెస్సువారినుంచి కొంతసొమ్ము తీసుకొని వారికి గ్రంథమును తయారుచేసి యివ్వలేదనిన్ని అది కోర్టు కెక్కినదనిన్ని ప్రెస్సు ప్రొప్రయిటరుగారు నాకు వ్రాసినారు.

శ్రీనాళము కృష్ణారావుగారు, చేకుమల్ల కామేశ్వరరావుగార్లే కాక మరికొందరుకూడా ఇటువంటి ఉద్దేశముతో ఉన్నట్టు కనబడుచుండి. సభాసేచకులమీదను, పత్రికలలోను "ఇది చేయుదలెను. అది చేయదలెను. ఇంద్రులు స్వార్థులు. కార్యశూరులు కాదు." అనే ఘోష కొన్ని దేండ్లుగా వినబడుతూనే ఉన్నదిగదా. ఎవరెవ రేయేచోట్ల ఏయే ప్రయత్నాలుచేస్తూ ఉన్నారో నాకు తెలియదు. అనేక ముఖములుగా అనేకులు చేస్తున్నారన్నమాట సత్యము. కాని, వారి సంకల్పబలము చాలదన్నమాట స్పష్టము. మొదటిలోనే హంసపాదులు. అన్నీ చేయదంచి ఏమీచేయలేకపోతున్నారు. ఇదిచాలా విషాదకరము. అట్టి ప్రయత్నము చేసినానని పత్రికలలో ప్రకటించుకొన్న వారిలో శ్రీ వరిగొండ సత్యనారాయణగారు, వేటూరి ప్రభాకర శాస్త్రులుగారు ముఖ్యులు. శ్రీ సత్యనారాయణగారు నాకు పూర్వపరిచితులుగారు. మొన్న డిసెంబరులో నాకు కాగ్యాంతరమున అనంతపురము వచ్చినప్పుడు వారి దర్శన మబ్బినది. తాము నాతో ఏకాశయుల మనిన్నీ, తాముస్తు ఆట్టి ప్రయత్నములో ఉన్నామనిన్నీ సెలవిచ్చినారు. సంతోషమంటిని. నే నప్పటికి సాధించిన పనంతా వారికి చూపితిని. నే నాంధ్రపత్రికలో వ్రాసినది "బడాయి బచ్చలకూర" కాదన్నట్లు వారికి గోచరించినట్టు నేను హర్షించుకొంటిని. "సమానీవఃపద్యా, సమానీ వ ఆకూతిః" అని వారితో మనవి చేసుకొంటిని. వా రేమయినా సామెతలను సంగ్రహించి ఉంటే నా సంగ్రహములో అవి గతార్థములయి ఉండవచ్చు ననిన్నీ, నేను చేసిన పనిని తాము స్వయముగా గూచినారు గనుక తమ సంగ్రహమును నాకు పంపిస్తే నాదానిలో చేరనివాటిని చేర్చుకొని కృతజ్ఞుడనుగావుంటానని చెప్పినాను. తమతోపాటు మురొక శాస్త్రులవారు కూడా ఆపనిలో భాగస్వాములుగా ఉండదలచుచేత వారిని ఒప్పించి పంపుతా మని చెప్పి వెళ్లిపోయినారు. ఆ తరువాత వారికి రెండు జాబులు వ్రాసినాను. ప్రత్యుత్తరము లేకపోవడముచేత నన్ను కృతార్థుని చేయడమిష్టము లేదేమో అని యభ్యాసకారము నా పనిని సాగించుకొంటున్నాను. ఈలోగా వారు "ఆంధ్రప్రభ"లో తాముస్తూ సామెతలను కూర్చుతున్నామనిన్నీ ఆంధ్రులు తమకు తెలిసినసామెతలను తమకేపంపవలసిన దనిన్నీ విజ్ఞాపనము చేసినారట. ఆవిజ్ఞాపనమును నేను చూడలేదు కనుక శర్మగారు ఆంధ్రపత్రికలో వ్రాయగా తెలిసినది. శ్రీ సత్యనారాయణగారు తమ ప్రయత్నమును విరమించవద్దని ప్రార్థిస్తున్నాను. వారి సంగ్రహమే ముందుగా ప్రకటింపబడుగాక! అప్పుడు వారి నర్థార్థిపడుండగనే నాదానిలో చేరనివాటిని నేను చేర్చుకొనడానికి వీలేర్పడుతుంది. ఒకవేళ నాదే ముందుగా ప్రకటింపబడితే, వారి ప్రయత్నము నాదానిలో గతార్థ మవుతుంది. నా ప్రయత్నము మాత్ర మెన్నటికిన్ని వ్యర్థము కాదు. తెనుగులోని సామెతల సాంగ్రహింతటినీ ఒకచోట చేర్చడమే నాసంకల్పము. ధనము, కీర్తి అనేవి సాధికసత్సంకల్పమున కానుషంగికములు మాత్రము. నా కాలెంటిమీదను మొదటినుంచీ ఆశ లేదు. అనికొరుకుకొని తినే వస్తువులు కావు. క్షణికములు. చేసినపని చిరస్థాయిగా ఉంటుంది. శ్రీ సత్యనారాయణగారివలె పనిచేస్తున్న వారి కందరికీ ఇదే మనవి. కాని, వారెవ్వరున్ను నాప్రయత్నమున కడ్డు తగులవల దని వినయపూర్వకముగా విన్నవించుకొంటున్నాను.

[6 వ పేజీ చూడుడు]


# దీనివిలువ బంగారముతో సమానమైనది

"మహాశక్తిదాత"యొక్క అద్భుతశక్తి.

కాంగ్రెసుయొక్క సిఫార్సులు.

"బాధపడితులైనవారి కందరికి దీనిని సిఫార్సు చేయవలసినదిగా పాఠకులను కోరుచున్నాము." —కాంగ్రెస్, జిల్లా.

మరా:—యీక్రింది వ్యాసమునుగురించిగాని లేక దానిలో ప్రకటించిన యోగ్యతాపత్రములయొక్క సత్యాసత్యములగురించి గాని యెవరికైన సందేహమున్నయెడల హరు మహజబహిస్‌పూరులోని మా ప్రధానకార్యస్థానమునకు విచ్చేసి అన్నివిషయములలోను సంతృప్తిని పొందుకొనవలెను. (పబ్లిషర్)

కొలదికాలముక్రిందట పండిట్ రామదత్ శర్మ వైద్యభూషణునకు, భవాల్‌పూర్ నవాబుయొక్క మామగారగు ఖలీఫాహయత్ మొహమ్మద్ ఖాన్‌గారికిని జరిగిన సంభాషణను "దేశ ఉపకారిక," యిటీవల ప్రకటించిరి. ఒక ముసలివాడు క్వల్లాతి కొండలఱడందు వసించు మహాశక్తిదాత నాడుటవల్ల నాటుమందులలో తనకుగల అపనమ్మకము పోయినదని, తూకము 12 పౌలెక్ హెచ్చెననియు తెలిపిరి. రంగూన్‌లోని శ్రీ. శ్రీ. దత్తగారికి చిరకాలముగానున్న మూత్రవ్యాధిపోయెను. భోపాల్, రాజకు, బాల్యాకండ్, యీ ఔషధము మరణించుచున్న యొకని ప్రాణమును కాపాడెనని తెలిపిరి. బరేలీ యుదలి ఆర్. యస్. గారికి అతిమూత్రవ్యాధి నిమ్మళించెను. ఆఫ్రికాలోని ఆర్. యస్. నందసి గారు త్రపంచమున దీనితో సమానమైన ఔషధములేదని వాక్రుచ్చిరి.

పైనారు గాక, కాశ్మీర్ యొక్క గవర్నరు, కె. బి. సి. హెచ్. కుషిమహమ్మద్, రాజా బహదూర్ ఆఫ్ కాశింపూరి స్టేట్, మొదలగువారు మహాశక్తిదాతను కనుగొనుటకు యత్నించినారు. జనని ప్రచురియ మా పేరుతో ఇండియాగవర్నమెంటువద్ద రిజిష్టరు కాలదీయబడినది.

తయారుచేయు విధము:— 20 తులా స్వచ్ఛమైన ఉక్కుపొడి, 1 తు. స్వచ్ఛమైన తెల్లనాభి, 1½ మామ భీమసేని కర్పూరము ఘృతపమారి రసంలో కల్పినూరి 5 శేర్ల పిడికలతో పుళము వెయ్యవలెను. దానిని ఒక కులం హరతాళపర్కి, 1½ మామ భీమసేని కర్పూరముతోకల్పి నూరి మరల పైదలెనే పుళము వేయవలెను. మూడవసారి ఒకకులము శుద్ధిచేసిన పాదరసము, 1½ భీమసేని కర్పూరము, మామచేర్చి నూరి నాల్గవసారి ఒకతులా స్వచ్ఛమైన గంధకామ్లసారం, 1½ కర్పూర్ భీమసేని, మామచేర్చి పుళము వేయవలెను. మరల పై నాల్గువిధములు తిరిగి నాల్గేసిసార్లు చేయవలెను. అనగా మందుకు మొత్తము 16 సార్లు పుళము పెట్టవలెను. దానిని ఎండబెట్టి, సరికిసరి "ఇంద్రబాధు" చేర్చి, ఒక ఇనుప పెనముమీద కాల్చి, "ఇంద్రబాధు" మసిని తీసివేసి, మందును మెత్తగానూరి, తర్వాత ఒక కుండలో పెట్టి భూమిలో లోతుగా పాతిపెట్టి నాల్గునూనూ లుంచిన పెనుక తీసిఉదయం ½ రతి, సాయంత్రం ½ రతి చొప్పున ఔషధమును రోగమునకు తగిన రీతిగా 40 దినములు సేవింపవలెను. ఇతర వివరములు తెలిసికొనవారు వారు రు 0-1-3 పోస్టు బిళ్లలు పంపుడు. 80 మోతాదులు (40 రోజులకు) రు 6-14-0 (ప్యాకింగు పోస్టేజీచేర్చి). విదేశములనుంచి తప్పించుకొనువారు అర్డరుతోపాటు 12 పిల్లింగులు మనియార్డరు ద్వారాగాని, లేక పోస్టల్ ఆర్డరు ద్వారాగాని పంపవలెను.

The Manager,
Shyam Chakra Karyalaya (Regd)
No. 416, Cawnpore (U. P.)
H. O. Shahjahanpur.

*Our Agents:—*
1. Mr. Raghubir Singh, Sri Guru Nanak Aushadhalaya, Dashasmed Ghat, Benares City
2. Pt. Nathu Ram Sharma, Maharishi Ayurvedic Karyalaya, Khari Booli, Delhi.
3. Mr. C. J. Madappatta, Roman Catholic Church, Pappensisseri (P. O.) N. Malabar (S. I.)

మా ఔషధములు కొనిన ప్రతివారు వాక్రుచ్చుచున్నారు. [illegible]

సిప్రా

వెజిటబుల్ టాయిలెట్ సబ్బు

దీని మృదువైన నురుగు, సుగంధము, ఇందులో చేరిన వస్తువులయొక్క పరిశుద్ధత చర్మమును అతి కోమలముగా నుంచును. సుకుమారమైన చర మునకు గూడ హానిచేయదు

BENGAL CHEMICAL
CALCUTTA : : BOMBAY.
ఏజెంట్లు: ఎస్. దేశాయ్ గొండర్ & కో., 41, బదర్ వీధి, మద్రాసు.

గర్భనిరోధము

"రహస్య" మూడు దినములు వాడిన జీవితమున్నంతకాలము గర్భోత్పత్తి జాగ్రతనుండి నిముక్తులను చేయును. గ్యారంటీ పత్రముతో ధర 5-8-0. 10 పిల్లింగులు.

M. S. H. KHAN, 43, A. P. Church gate St. Fort, Bombay Phone 21343

రీటా

తలవెంట్రుకలను పెంచును

రీటా కుడుళ్లను బలమురిచ్చి, నిగనిగలాడు నిడుపాటి వెంట్రుకలను పెంచుటకు అద్భుతమైన హెయిర్ టానిక్.

తలవెంట్రుకలు రాలుట, నెరయుట, చుండ్రు, బుట్టలు, చేనుకొయ్య, ఇంకను తలవెంట్రుకలకు సంబంధించిన సమస్త వ్యాధులకు రీటా అమోఘముగా పనిచేయును. వేనుచేలువాటి గుణములుపొలియున్నవి. మీరు కూడా నేటినుండియే రీటా వాడుడు.

రీటా ప్రతిబాటిలుకు వెల రీ 14 అణాలు.

రీటా
హెయిర్ టానిక్

HEYCOCK

VETO COMPANY, 151 BROADWAY, MADRAS.

"స్టెడ్"



గ్రామోఫోన్ సూదులు

ఇంకను హెచ్చు శబ్దమునకు పెద్దగం పెనివాటి గ్యారంటీ.

జి. డైన్ అండ్ కో., లిమిటెడ్.

వర్గో - లాక్సు

బలేజనకారి విత్తన, పేగులు నుండుము, పిత్తము, బలహీనత, కడుపులో వాయువు మొదలైనవాటిని కూలుపుకొనును.

ఏజెంట్లు కావలెను.

DAWNBED

అ ఆ ఇ ఈ

(అల్పారిష్ట)

త్వరా అయిలా

అన్ని నొప్పులను శీఘ్రముగ పోగొట్టును

అమృతాంజన్ కోబాధక్, P. T. Madras.

# ఎక్కువ ఆహారం పండించాలి

## రావుబహద్దర్ శ్రీ భాగవతుల విశ్వనాథం

ఎక్కువ ఆహారం పండించాలి, ఎక్కువ ఆహారం పండించాలని రైతుల్ని నిత్యం హెచ్చరిస్తూనే యున్నారు. ఏదే-ఎందుకు పండించాలి. ఎలాగ పండించాలి అనే విషయాలు విశదీకరించి చెప్పాలి. ఎందుకు పండించాలో మీకందరకూ తెలిసిందే. యుద్ధాల వల్ల, జనసంఖ్య పెరగడంవల్ల, బర్మాధాన్యం రాకపోవడంవల్ల, శత్రువశమైన దేశాలవాళ్లు మనదేశం రావడంవల్ల, పాపులకొద్దీ పడుకులు దాచడంవల్ల—యిలా యెన్నైనా కారణాలు వున్నాయి ఏది ఎలావున్నా-యుద్ధం ఉన్నా లేకపోయినా కూడా రైతు రెండు గింజలు పండిస్తుంటేనే లోకనాటకం నడుస్తుయుంటుందన్న సంగతి గమనించాలి. "అన్నాద్భవంతి భూతాని" సర్వశాస్త్రవరాసులు "అన్నం అంటే" ఆహారంవల్ల బ్రతుకుతున్నాయి. మనకందరికీ శరీరపోషణార్థం చైతన్యశక్తి, జీవశక్తి శరీరంలో ఉండాలంటే యింజనుకు బొగ్గులాగే, అందరికీ ఆహారం అవసరం. ఆహారంలోకి యీశక్తి ఎలా వొచ్చింది? సూర్యునియొక్క కాంతిలో నున్నశక్తిని, రైతు పెంచే మొక్కలుతీసుకొని, ఎడిగి, ఆకులోనో, దుంపలోనో గింజలోనో దాచి ఉంచుతుంటే, వాటిని మనం భుజిస్తూ ఆశక్తిని ఉపయోగించుకొని బ్రతుక గలుగుతున్నాం. యిలా అన్నవస్త్రాదులిచ్చి పోషించే కృషికనుకనే వ్యవసాయాన్ని ఆదికృషి, మాతృకృషి అన్నారు. "కూటివిద్యలుకూడ కూటికొరకేకదురా" అని పెద్దలన్నారు. ఈ "కూడు" కొంత ఎప్పుడు లోపిస్తుందో, అప్పుడే లోకం రెపరెపలాడిపోతుంది. అందుచేత రైతులు ఆహారం ఎక్కువ పండించాలి. లోకం బ్రతకటానికి—యుద్ధాలు నెగ్గటానికి మంగుసుడు సామగ్రియెంత అవసరమో తగినంత ఆహారపదార్థాలుకూడా అంతకన్న ముఖ్యావసరం. రైతులు పంటలు ఎక్కువ పండించడంతో బాటు కూరగాయలు, పళ్లు, పాడి, గుడ్లువగైరా అన్నీ సమృద్ధిగా తయారుచేసేరంటే, తాము విశేషలాభం పొందడమేగాక ఈ కరువు రోజుల్లో అనేకప్రాణాలు నిలబెట్టిన పుణ్యాన్నికూడ పొందుతారు.

### మైసూరు రాజ్యమంతమన్యం

ఇంక, ఎలాగపండించాలి అనే విషయం ఆలోచిస్తే, మనకు రెండుమార్గాలు కనబడతాయి. ఒక సేమటంటే, సాగుచేసే భూమి విస్తీర్ణాన్ని ఎక్కువచెయ్యాలి, అంటే కొత్త భూములు "వేస్ట్ లేండ్స్" అంటారే-వాటిని సాగులోకి తీసుకురావాలి. గవర్నమెంటువారు విచారిస్తే ప్రస్తుతం మనరాజధానిలో దాదాపు 860 లక్షలఎకరాలు మొత్తం మీద సాగవుతున్నట్టునూ, దీంట్లో మూడోవంతు ఆహారపంటలక్రింద నున్నట్టున్నూ, రైలుబాటల ప్రక్కనున్న స్థలాలుతప్ప వేస్టుభూములు లనేవి మనరాజధానిలో చాల తక్కువగా నున్నట్టు తేలింది. కాని, గోదావరి, విశాఖపట్నంజిల్లాలలోనూ, మన్యం భూమి "విస్తీర్ణం-దాదాపు మైసూరురాజ్యమంతఉందని-దీన్ని సాధించేమంటే—ఆంధ్ర జిల్లాలలో యిలా వృథా అవుతున్న భూమి నీరు వగైరా పంచభూతాలను మానవసేవ చేయడానికి వినియోగించామంటే - మళ్లీ ఆంధ్రదేశంలో లక్ష్మీ తాండవమాడుతుందని మద్రాస్ ప్రభుత్వం స్కీములు వేస్తున్నారు. ఇవి సాకారం దాల్చేవరకు మనకు సాగు చేయడానికి కొత్తభూములు లేవని చెప్పాలి.

### కొంచెం విశదంగా పరీక్షిద్దాం

ఇంక రెండోమార్గం—ప్రస్తుతం సాగవుతున్న భూమివిస్తీర్ణంచే- అంటే ప్రతీ ఎకరంనుంచీ ఎక్కువపంట పండించాలి. ఇది సులభసాధ్యమే, దీన్ని కొంచెం విశదంగా పరీక్షిద్దాం. ప్రస్తుతం మనరాజధానిలో ఆహారపంటలక్రింద సాగవుతున్న విస్తీర్ణం 275 లక్షల ఎకరాలు; దీంట్లో 85 లక్షల ఎకరాలు మాత్రమే నీటిపారుదల గలిగి వరిపంటక్రింద సాగవుతుంది. "దాళ్వా" పంటకూడా కలిపితే సుమారు నూరులక్షల ఎకరాలు ధాన్యంపంట అని చెప్పొచ్చు. మిగతా 190 లక్షల ఎకరాలు మెట్టలేక కేవలం వర్షాధారంవల్ల సాగవుతుంది. అంటే జొన్నలు, సంబెలు, కొర్రలు, చోళ్లు మొదలయినవాటిక్రింద నన్నమాట. ఈ అన్ని పంటలవల్ల మనకు 80 లక్షలబస్తాల ఆహారధాన్యాలు ఉత్పత్తి అవుతున్నాయి. యిది ఆహారానికి సరిపోవడంలేదు. బర్మానుంచి ఏటేటా 8 లక్షల టన్నుల బియ్యం దిగుబడి అయ్యేది; ఇప్పుడది ఆగిపోయింది. ఈలోటు భర్తీచేయడానికి మనం ప్రస్తుతం సాగుచేస్తున్న భూమినుంచే ఎక్కువపంట పండించాలి. ఎలాగంటే-లాభసరి పంటలు అంటే వేరుశెనగ, పొగాకు, మొదలయిన పంటలక్రింద విస్తీర్ణంతగ్గించి, వీటికి బదులు ఆహారపంటలు పండించాలి. ఈవిషయమై వ్యవసాయశాఖవారు ప్రచారం చేస్తూనే యున్నారు. నీటిపారుదల ఎక్కువచేసుకొని మెట్టభూములు కొన్ని 'దంపసాగు'లోకి తీసుకురావాలి. ఈవిషయమై యిరిగేషన్ శాఖవారు శ్రద్ధవహించి క్రిందటేడు సుమారు 5 లక్షల ఎకరాలకు అదనంగా నీరు సప్లయిచేశారు. కడప, బళ్లారి, అనంతపురం, కర్నూలుజిల్లాలలోని మెట్టభూములు కేవలం వర్షాధారంవల్ల పండుతాయి గనక, వీట్లల్లో ఎక్కువపంట పండించడానికి ఆస్కారం వీలుండదు. అయినా చక్కగా దుక్కిదున్ని వర్షంపడినది భూమిలోకి యింకేటట్లు సాగుచేయడంవల్లను, అడుసుపడుతుయిరిగి పైర్లువేయడంవల్లను, వర్షంవల్ల మెదిమన్ను కొట్టుకుపోకుండా ఆపడంవల్లను ఈప్రాంతాలలోకూడ కొంత మంచిపంటలు పండించొచ్చు. ఇక బాగా వీళ్ళన్నదల్లా దంపసాగు. మనరాజధానిలో వరిపంట దిగుబడి సగటున ఎకరానికి 7½ కొటా బస్తాలకంటే ఎక్కువగా లేదని ఫార్మర్లు లెక్కలవల్ల తేలింది. ఇది మిగతాదేశాలపంటకంటె చాల తక్కువ. దీనికి కారణాలు చూస్తే—ఈవరిపంట అంతకూ నీటిపారుదల సమృద్ధిగాలేక కొన్ని నెలలు మెట్ట, కొన్ని నెలలు దంపలాగ చాలచోట్ల ఇది సాగవడమున్ను, భూములఅమరికలు 5–10 ఏళ్లు ఉంటానికి బదులు 1–2 ఏళ్లు ఉండడమున్ను తేలింది. ఈతక్కువ అమరికలవల్ల కవులుదారు, భూమిని బాగుచేయడానికి శ్రద్ధతీసుకోక, మసాగత్తులుచేయడంలేదు. ఇదిగాక త్వరలో పండే "లేలికవరులు" పెంచడం ఇంకో కారణం.

### ఎక్కువపండటానికి ముఖ్యమార్గాలు

ఎక్కువపంట పండించడానికి ముఖ్యమార్గాలు మూడున్నాయి. బాగాపండే వరికాలు పైరుచేయడం ఒకటి, సాగూ, దుక్కీ చక్కగా చేయడం రెండోది. మంచి అనుగుణ్యమైన యెరువులు వేయడం మూడోది. వీటినిగురించి కొంచెం విపులంగా తెలుసుకుందాం. వ్యవసాయశాఖవారు రైతులు సాగుచేసే ప్రతీపైరులోనూ మంచిమంచిరకాలు ఎక్కువపంట దిగుబడి యిచ్చేవి, నీటి యెద్దడికీ, ముంపుకూ ఆగేవి, సారవంతమయిన భూముల్లోనూ, కొంచెం నిస్సారమయిన ప్రాంతాలలోనూ వచ్చేవి. ఇలా ఆయా ప్రదేశాలకి అనుగుణ్యమయిన రకాలు అనాకపల్లి, సామర్లకోట, మార్టేరు, నంద్యాల, పొగరి మొదలైన పరిశోధనకేంద్రాల్లో తయారుచేసి, అన్నిజిల్లాలకు సప్లయిచేస్తున్నారు. సన్నవగల్లో నవకోటి సన్నాలు, చిక్కిరిసన్నం, కచిలీసాంబ మొదలైనవున్నాయి; ముతకవరుల్లో మైపాలి, బొంత అక్కర్లు మొదలైనవి ఉన్నాయి. నీటిముంపుకు ఆగే రకాలు కావలిస్తే, మార్టేరు 15 వ నెంబరులాంటివి వున్నాయి; గరికపన్నాల్లో సామర్లకోట 6 వ నెంబరు; తెల్లబాలు బియ్యం యిచ్చేరకం వుంది; పడమటిగోదావరి, కృష్ణాజిల్లాలలో బాగా సాగయ్యే మార్టేరు 'కృష్ణవాటుకులు' ఉన్నాయి. ఇలాగే ఒక్కవరి పంటల్లో ఎంచినవి 70 రకాలున్నాయి. జొన్న, చోడి, గంటిమొదలైన అన్ని పైరుల్లోనూకూడా మంచిరకాలు తయారుచేశారు. మీతాలుకా వ్యవసాయ డిమాన్స్ట్రేటరుగారిని సలహాచేస్తే మీకు ఏరకం కావలిస్తే ఆరకం మంచివిత్తనాలు సప్లయిచేస్తారు. ఈ ఎంచినవరి వంగడాలు 20 లక్షల ఎకరాలలో రైతులు సాగుచేస్తూనే ఉన్నారు. ఇంకా విస్తారంగా అందరికీ అందచేయడానికని, గవర్నమెంటువారు, రైతులపొలాల్లో సీడ్ ఫారము లంటూ పెట్టి, మంచి రకాలవిత్తనాలు, అభివృద్ధిచేసి, విరివిగా సప్లయిచేసే ఏర్పాట్లుచేశారు. ఈరకాలవల్ల పంట దిగుబడి నూటికి 10-15 పాళ్లు అదనంగా ఉండడానికి ఏమీసందేహంలేదు. ఇవి ప్రతీవారు, అడిగిపుచ్చుకొని పైరుచేస్తే రైతులకు ఎక్కువ ఫలదాయం, లాభంయిస్తాయి. సాగుచేయడంలో మంచివిధానాలు అవలంభించడం మరోమార్గం.

ఆకుమళ్లు వత్తుగా పోసి, ఆపీచువారు, గుంతకు 10-12 చొప్పున ఊడ్పడం రైతులకు అలవాటు. ఇలాకాక మళ్లుపల్చగాపోసి, ఆ ఏరుగా ఎరిగినవారు తీసి, భూసారాన్ని బట్టి, గుంతకు 2-4 చొప్పున వూడిస్తే లాభకరమని వ్యవసాయశాఖవారు చాలాకాలంగా, ప్రచారంచేస్తూనే ఉన్నారు. అంటే 10 మద్రాసు పల్లనిత్తనాలు 10 సెంట్ల భూమిలో వేస్తే మంచినారువస్తుంది. అదిగాక, పొలమంతా ఎరువువేయలేని రైతులు, ఆకుమళ్లలో సైనా బాగా వేస్తే, ఆనారువల్ల మంచిపంటలు పండుతాయని, పరిశోధనలవల్ల తేలింది. ఇది చైనావారు ఆచరణలో పెట్టి యీ యుద్ధకాలంలో ఎక్కువ పంట పండింపగలుగుతున్నారు. సారవంతమయిన భూముల్లో దుబ్బుబాగా కడుతుంది గనుక, వరి ఊడ్పు పల్చగా ఉండాలని, అందరికీ అనుభవమే. "దుక్కిదొడ్డి పంట" అన్న సామెత అందరూ ఎరిగిందే, మెట్టచేలలో "దుక్కి", దంపలో "దమ్ము" బాగాచేయాలని; కలుపులు శుభ్రంగా తీయాలని, యిలాంటివిషయాలు రైతులకి తెలుసు. ఇంక ఎరువుల్నిగురించి కొంచెం విడమర్చి చెప్పవలసియుంది. "పెంటకొలదీ పంట" అని పెద్దలు సామెత చెపుతూనే వుంటారు. అందుచేత ఏ ఎరువులో, ఏసారం, ఎంతఉందో తెలియచేసితే--ఏపంటకు, ఏది, ఎంతకావాలో, అన్నవిషయం బాగా తెలుస్తుంది.

### సర్వసస్య చింతామణి

మనకు ఆహారం ఎలాంటిదో మొక్కలకు ఎరువు అలాంటిది. మనం ఆహారమంటే ఒక్క అన్నమే తింటున్నామా? ఇంతపప్పు, ఇంతవుప్పు, యింత చమురుపదార్థం మొదలైనవి మనకు ఎలాగ కావాలో అలాగే మొక్కలకి కొన్నికొన్నిరకాల ఆహారాలు కావాలి. మొక్కలు ఎదగడానికి "నత్రజని" అనే సారంకావాలి. ఇది పచ్చిరొట్ట ఎరువుల్లో, అంటే చేలో పెంచి పడదున్నే పైరులు—జనుము, జీలుగ, నీలిరొట్ట, పిల్లిపెసర, తీగపెసర మొదలైనవాటిల్లోనూ పైనుంచి తెచ్చిపడేసే రొట్టలు— నెంపలి, జిల్లేడూ, తంగేడూ మొదలైన ఆకుఅలములోనూ, ఎక్కువగా ఉంది. దీంట్లో గడ్డి ఎరుకిక్కావలసిన సార మేముంది. అమ్మోనియం సల్ఫేటు—అంటే కంపెనీయెరువు. అమ్మోనియాపిండి అంటారు- దాంట్లో వుండేదికూడా ఈనత్రజనిసారమే. కాని గింజకట్టడానికి భాస్వరం అనేయింకోసారంకావాలి. ఇది ఎముకలపొడి చేపల ఎరువు వగైరాల్లో ఉంది. ఆముదంపిండి, వేరుశెనగపిండి మొదలైనవాటిల్లో ఈరెండుసారాలూకూడా ఉన్నాయి. "సిసీ పోస్" అనేకంపెనీయెరువులోకూడా ఈ రెండుఉన్నాయి. పొయిలో బూడిద, పెంటగోతిలోపడేసి చేలోవేస్తామే దాంట్లో "పొటాషు అనే సారం వుంది. పొటాషు మనభూముల్లో తగినంతఉండనేవుంది. మొక్కలు ఎదగడానికి కొంచెం సున్నం, గంధకం వగైరాలుకూడా కావాలి. కొన్ని లవణాలు, యినుము మొదలైన కొన్నిఖనిజాలు చాలా కొద్దిగా కావాలి. ఇవన్ని భూమిలో ఉండనెఉన్నాయి. పశువుల ఎరువులో ఈఅన్నిసారాలు ఉన్నాయి గనుకనే దాన్ని సర్వసస్యచింతామణి అన్నారు. బిడ్డకు తల్లిపాలు ఎలాంటివో జాగ్రత్తగా నిద్రపరచినపశువులఎరువు మొక్కలకుఅలాంటిదని చెప్పొచ్చు. ఇది దేశభాగ్యానికి ఎంతో ప్రా

[5 వ పేజీ చూడుడు]

# జపాన్ బురదగుంటలో పడింది

### ప్రధాన సమారంభాల పరిశీలన.

### I. ఉత్తరచైనా సమరాంగణము.

(1) ఉత్తర కియాంగ్సూ (Kiang-su) హువాయి (Huai) నదికి తూర్పుననిర్వర్తిల్లిన యుద్ధకార్యాలు

ప్రఖ్యాత సూచో దండయాత్ర సమాప్తమైనది మొదలుకొనీ, శత్రువు వెనుక వెనుక వేపుగా గోరిల్లా యుద్ధ కార్యాలకు తగిన కేంద్రాలను నిర్మించుకొనుటకుగాను చైనాబలములన్నీ ఉత్తర కియాంగ్సూ నందలి హువాయి నదికి తూర్పునగల ప్రదేశాలను ఆవరించుకొని ఉపయోగించుకొంటున్నవి గతించిన కొలది సంవత్సరాల్లోనూ ఆక్రమణకారుల కపరిమిత సైనిక నష్టము కల్గించుటతో మనకు విజయం కల్గింది. అది మొదలుకొని ఈ గోరిల్లాస్థావరం శత్రువుకు భీతికారణమైనది.

ఈ చైనా గోరిల్లా సేనలను ఆ ప్రదేశాన్నుంచి తరుమగొట్టడానికి శత్రువు రహస్యంగా హువాయియా, పెయాయింగులకు తూర్పున 30,000 ల ప్రచండ సేనను సేకరించి ఫిబ్రవరి 20 తారీఖున యుద్ధం సాగించాడు. లెంచీ-సింగ్ టాల్ రోడ్డుకు తూర్పు నుంచి మరో పదివేలమంది సైనికులను సంపాదు చెప్పి, పైన వచించిన సేనకు తోడ్పడడానికి. ఈ రెండు సేనలను చైనా రక్షక సేనలు వేరువేరుగా ఎదుర్కొన్నవి. మార్చి 4-వ తారీఖు వరకు బలమైన యుద్ధంజరిగింది. శత్రువుకు అపారమైననష్టం కలిగింది. 5000 శత్రు సైనికులు చచ్చారు, మనలో కూడా 4000 మంది హతులైనారు.

(2) దక్షిణ పాంటంగులోని కార్యక్రమాలు.

దక్షిణ పాంటంగులోని లించీ-మెగ్యింగ్ పర్వతప్రాంతములందున్న గోరిల్లాలను అణగదొక్కడానికిగాను శత్రువు 30,000 మంది సైనికులను మే నెలలో నియోగించాడు. మే 12-వతారీఖున యుద్ధమారంభమైంది. అనేకదినములు వరసగా రాత్రింబవళ్లను సమరం సాగింది. చైనాసేనలు తమకంటె ఎన్నో రెట్లెక్కువగావున్న శత్రువులను ముందుకు సాగనీయలేదు. మే 17-వ నాటికి శత్రువు మరల క్రొత్త సేనలను దించి యుద్ధము పురికొల్పాడుగాని, ఎన్ని కష్టములకైనా ఓర్చుకొని నెరుపరించినందువలన చిట్టచివరకు శత్రువుకు ఈప్రయత్నమునూ మానుకొనవలసి వచ్చింది తరువాత మూడురోజులకు. ఇందులో 3000 మంది జపానీయులు హతులైనారు. మనవాళ్లూ 2000 మందిదాకా నశించారు.

(3) టైహాంగ్ పర్వతములలో

టైహాంగ్ పర్వతప్రాంతం ఉత్తర చైనాలో ఒక మారుమూల దూరంగా ఉన్న చైనా గోరిల్లా స్థావరం. కాని అత్యంత ప్రధానమైనదీ, శత్రువు వెనకాలగా మహా తీవ్రంగా దెబ్బలు తీసేదీనీ. దీన్ని తుడిచిపెట్టాలని శత్రువు ఎన్ని సంవత్సరాల నుంచో ప్రయత్నిస్తున్నాడు గాని ఆ యుద్ధేశము చైనా రక్షణ సేనల ప్రతిఘటనం వల్ల నెరవేరింది కాదు.

గత ఏప్రిల్ మాసంలో శత్రువు మరల 50,000 సేనలను టైహాంగ్ పర్వతాలచుట్టూ పోనుచేసి నాలుగువేపులనుంచి కూడా చైనా దుర్గాన్ని ముట్టడించాడు. జనరల్ యసుమూరా, నిప్పాసియాంగులోని యుద్ధాలను స్వయంగా డైరెక్టుచేశాడు ఒక్కదెబ్బతో ఉత్తరచైనాంతను ఆక్రమించడానికి. ఇంతలో ఈశత్రుసేనలను ఎదుర్కొనడానికి లించీకి దక్షిణపూర్వాన్నుంచీ, లిక్సియా ప్రాంతంనుంచీ, ఉత్తర హోనాన్‌లోని లించువాన్నుంచీ చైనారక్షక సేనలు ఎదుర్కొన్నాయి. ప్రచండమైన యుద్ధం చెలరేగింది. కాని జపానుసేనల ఆధిక్యంవలన మన వాళ్లకు కొంచెం వెనక్కు తగ్గాలిసి వచ్చింది; వెలుపలి రక్షణ స్థావరములను విడవవలసి వచ్చింది. ఈఘోరయుద్ధంలో జనరల్ పాంగ్ కిక్సియాంగ్, సుంగ్ క్వే ఈయువాన్—చైనారక్షకసేనల సేనానులిద్దరూ గాయపడి శత్రువుచేత చిక్కారు. అయినప్పటికి చైనాసేనలు ధైర్యంవీడకపోరాడి శత్రుసేనల మధ్య తూరబడి, ముందుకు సాగిపోయి వెనకనుంచి ముట్టడించారు. రెండుప్రైపులా ముట్టడించడంచేత శత్రువులు వెనుకకు తగ్గవలసి వచ్చింది. క్రొత్తగా ఆక్రమించిన ప్రదేశాల్లో కొంచెంగా రక్షక సేనలనుంచి శత్రువు వెక్కుమరలిపోయినాడు మేనెల మొదటి రోజులలో.

జపానుసేనలు పోయినందువల్ల ఈ అవకాశం వదలుకోరాదని మనవాళ్లు అనేక వక్కలనుంచి శత్రువు ఆక్రమించిన స్థలాలను ముట్టడించి రెండు చోట్లను మరల స్వాధీనపరచుకొన్నారు. ఇంగులను ప్రతీకారం గావించడానికి శత్రువు మరల మరికొంతసేనను తరిమాడుగాని పూర్తిగా పరాజయాన్నే పొందాడు.

జులై 9 తారీఖున 18,000 మంది సైనికులను సమకూర్చి శత్రువు మూడోసారి టైహాంగు పర్వతప్రాంతాలను ముట్టడించాడు. నెలవరకు ఒకటే యుద్ధం జరిగింది ఆతరువాత చైనాసేనలు శత్రువులను చీకాకుపరచవలెనన్న తమ యుద్ధేశమును నెరవేర్చుకొన్నందువల్ల వారంతట వారే వెనక్కు తగ్గారు. ఈ యుద్ధకార్యాలన్నీ 5 నెలల పర్యంతం జరిగాయి. ఇందులో జపానీయులకు లభించింది ఏవో కొన్నిగుడ్డాలు తప్ప ఎక్కువేమీలేదు. పర్వతాలలోని విశాల భాగాలన్నీ ఇంకా చైనావారి ఆధీనంలోనే వున్నాయి. ఈ యుద్ధకార్యాల్లో జపానీయులకు పదివేలకంటే ఎక్కువ సైనిక నష్టం కలిగింది. మనకుకూడా నష్టం అపరిమితంగానే కలిగింది. (సశేషము)


# నేషనల్ ఇండియన్

లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్,

హెడ్ ఆఫీసు: మర్కంటైల్ బిల్డింగ్సు, నెం. 9 లాల్ బజారు, కలకత్తా.

బ్రాంచి ఆఫీసు: 334 తంబుచెట్టివీధి, పో. బా. 150 మదరాసు.

నగర ఆఫీసు:-లిపెటరోడ్, విజయవాడ. బ్రాంచి ఆఫీసు:-1101, సుల్తాన్‌బజార్, హైదరాబాద్ (దక్కన్).

# పాన్ ద్యన్

ఇన్‌ష్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్,

(1933 సం॥ ఇండియాలో ఇన్‌కార్పొరేటు చేయబడినది)

వ్రధాన కార్యాలయము—మధుర

బొంబాయి బ్రాంచి: లాయడ్సు బ్యాంకు బిల్డింగు, హోరబీవి రోడ్డు, బొంబాయి.

అహమదాబాదు బ్రాంచి: నెం. 1761, గాంధీరోడ్డు, అహమదాబాదు.

వివిధరకముల అగ్ని భీమా.

| | |
|---|---|
| చందావేసి, చెల్లించిన మూలధనము ... | రు. 15,00,000 |
| ఇన్‌ష్యూరెన్సు ఫన్డ్సు, రిజర్వు ... | రు. 23,94,606 |
| | రు. 38,94,606 |

చీఫ్ ఏజంట్లు:

మెసర్సు ఎ. & యఫ్. హార్వి,

మధుర, తూత్తుకుడి, అంబాసముద్రము మున్నగునవి.

మెసర్సు కె. యం. యస్. లక్ష్మణయ్యర్ అండ్ సన్సు,

మధుర, దిండివనం, మదరాసు, నగరి, బెజవాడ, కాకినాడ & విజయనగరము.

వివరములకు పై ఆఫీసులలో దేనికైనను వ్రాయవచ్చును.



# ఆతంకనిగ్రహ మాత్రలు

దేనికివినియోగపడునో మీకు తెలియునా

పీర్యనష్టము, అకాలజులోనే నీరసము, శరీర, మానసిక దౌర్బల్యము, బుంజెదడ, ఆకలి లేకపోవుట, మలబద్ధకము, అజీర్ణము మున్నగు దోషముల నీమాత్రలు నిర్మూలించును.

పైన ఉదాహరించిన దోషములతో మీరు బాధపడుచున్నారా? అటులైన ఖయామాత్రలు సేవించి బాధనివారణచేసుకొనుడు. ఒకసారివాడి, సంతృప్తినొందుడు

32 మాత్రల డబ్బీ ఖరీదు రు. 1/4-

ఆతంకనిగ్రహ ఫార్మసీ,

26, బ్రాడ్వే, మదరాసు.

ఏజంట్లు:—శ్రీనివాస మెడికల్ స్టోర్సు, పార్కురోడ్డు, బెజవాడ. నీలం & కో, మైర్‌రోడ్డు, విశాఖపట్టణము. ఆర్. వి. యన్. శర్మ, రాజమహేంద్రవరము.

# పూర్ణ చంద్రోదయము

అత్యద్భుత బలవర్ధక రసాయనము

క్షయ, శ్వాసకాసలు, పక్షవాతము, నరముల బలహీనత, పురాణజ్వరము, శరీరపు ఆరిపోవుట మొదలగునవి హరించి ధాతుపుష్టి బలము తేజస్సు కలిగించును.

60 మాత్రలు రు. 13-8-0 పోస్టేజి రు 0-12-0

చరకాశ్రమము

92, అగ్రహారం :: గుంటూరు.

## ముఖ్య గమనింపు

ఆనందసుధ:- బలహీనతకు, అందువలన కలిగిన నపుంసకత్వాదులకు 8 బా॥ రు 2/8

సుధాకస్తూరివటి:- అజీర్ణము, జ్వరము మొ॥ వ్యాధులకు 50మా॥ అ 8

ఆరోగ్యసుధ:- నపుంసకత్వ మహావ్యాధులకు 60 మా॥ రు 4

పై మందులు ఆంధ్రదేశమంతటికిని విరివిగా నష్టపోయేలాబదులు మా వద్ద యింకనున్న 250 రకముల మందులు కలవు

డా॥ శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రిఆనన్సు

రాజమండ్రి (M. S. M. Ry)

సరియగు మార్గముగా పండ్లను తోముకొనుటకు యేమీ ఖర్చు లేదు!

పండ్లు తోముకొనుటకు సరియగు మార్గము.

కూడదు: పండ్ల సందులలో యుండు మలిన పదార్థమును బాగుగా శుభ్రముచేయని యెడల క్షేమకరము కాదు. ఈ పదార్థము అపాయమైన క్రిములను వ్యాపింప చేయును.

మంచిది: అందమైన పెస్టులో యుండు క్రిమి నాశన గిబ్స్ డెంటిఫ్రిస్ పరిశుభ్రపరచునది. అది క్రిములవలన గలుగు అపాయము నుంచి కాపాడి పండ్లను తెల్లగాను నోటిని ఆరోగ్యవంతముగాను చేయును.

500 సార్లు పండ్లు తోముటకు తగిన గిబ్స్ డెంటిఫ్రిస్ అందమైన పెస్టులో అమ్మబడు చున్నది. ఇట్టి అద్భుతమైన క్రిమి నాశన శక్తిగల గిబ్స్ డెంటిఫ్రిస్ పరిశుభ్రపరచునది.

నెలకు ఒక అణా మాత్రమే ఖర్చగును!

Gibbs Dentifrice

D. & W. GIBBS LTD., LONDON, ENGLAND

అటువంటి లావణ్యాన్ని కాపాడుకొనుటకు

రోమకూపాలలోకూడ శుభ్రపర్చు పియర్సు సబ్బుతో చర్మంయొక్క సహజ సౌందర్యాన్ని కాపాడుకొనవచ్చును. పియర్సుయొక్క నురుగువలన, రోమ కూపాలలో చొచ్చుకొని, అందలి కల్మషాన్ని తొలగించే శక్తిగలదు. అందులోకలిసిన గ్లిసరిన్ మీ శరీరాన్ని మిసమిస లాడునట్లుచేసి మెత్తగానుండును. పియర్సుతో తోముకొన్నతర్వాత గాని, చర్మానికి శక్తినిచ్చు దానియొక్క సుగంధాన్ని తెలుసుకోజాలరు. అది మీకు మనోహరమగు ఆహ్లాదకరమైన సుగంధాన్ని ప్రసరింపజేయును.

పియర్సు సబ్బు

Pears Soap

A. & F. PEARS LIMITED, ISLEWORTH, ENGLAND

ARP

నేలమాళిగ అస్మాకము

రెండు పెర్సర్లేటర్ బంక్లు (లైట్)

రెసిడెన్సీ లారీలు) 1934 మాడల్, మద్రాసు మౌంటురోడ్, 36-కి-సెంబులోని ఏ. ఆర్. పి. వసుపాదుపస్త 14-2-44 తేది ఉదయము 9 గంటలకు పబ్లిక్ వేలము గా చేలములో అమ్మబడును. కొనదలచినవారు పై స్థలములో ఆఫీసుచేతలో ఉదయం 9 గంటలు మొదలు సాయం 5 గంటల వరకు సదరు బండ్లను తనిఖీ చేసుకొనవచ్చును.


## ప్రకటన

పోలకొల్లు మునిసిపాలిటీ

ఇందుమూలముగా తెలియజేయున

యేమనగా, 60-5/2-90 స్కేలులోగు 60/-ల జీతంమీద ఈ మునిసిపాలిటీలో ఓవర్సీరు పదవికి పెంపవరీగా అప్పాయింటు మెంటుకొరబడుటకునదఖాస్తులు తి 19-2-44 తేదీ సాయంత్రం 2 గంటలవరకు తీసుకొనబడును. దరఖాస్తుదారులు తమ వయస్సు, అనుభవము, అర్హతలు, కులము తెలియజేయవలెను. అప్పరు సబార్డినేటు అర్హత గలవారు యుద్ధమున్నంతకాలము రు 70/-లు మీద నియమింపబడుదురు.

(సం) బి. సూర్యనారాయణరావు,
కమీషనరు.

## నోటీసు

శ్రీ రాజమండ్రి సబుకోర్టులో

I. P. 2 of 1943

పిటీషనరు:— మంగిపూడి కృష్ణమూర్తి సా॥ మండపేట

క్రెడిటర్లు:— 4 రేటు కాంతీలాల్ హరగోవిందదాసు సా॥ కాకినాడ

పిటీషనరు పై సెంబరు పిటీషను

గ్రంథంలో 4 క్రెడిటరు అయిన పైన కెప్పిన ఆసామికి నోటీసులు చేయించగా అమలు జరుగుటలేదు. వాయిదా 21-2-44 అయివున్నది. సదరు 4 క్రెడిటరు ఆ తేదీకి స్వయంగాగాని,' వకీలుద్వారాగాని హాజరై ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేనియెడల పరోక్షమందు ముందు గ్రంథములకు వుత్తర్వులుకాబడునని తెలియపర్చడమైనది.

రాజమండ్రి, 13-2-44. } రాచకొండ వెంకట సుబ్బారావు, పిటీషనరు తరపు ప్లీడరు.

## టెండరు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

కంపెనీవారి సిస్టంయోక్క పిటరు

నేజిలో రేణిగుంట-గూడూరు సెక్షన్ మీద దిగువ తెలిపిన బ్రిడ్జీలను తిరిగి నిర్మించుటకు చీఫ్ యింజనీరుగారు సీలువేసిన టెండర్లను కోరుచున్నారు.

| బ్రిడ్జి నెం. | మైలేజి. |
|---|---|
| 229-1 × 4' డయా. ఆర్‌సిసి పైపు | 187/14 |
| 235-1 × 10' గర్డర్ బ్రిడ్జి | 188/9-10 |
| 310-1 × 20' గర్డర్ బ్రిడ్జి | 222/14-15 |
| 311-2 × 4' డయా. ఆర్‌సిసి పైప్ | 223/16-17 |

మద్రాసు, ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే చీఫ్ యింజనీర్‌గారి ఆఫీసులో రు 10/-లు చెల్లించి, దరఖాస్తు మూలముగా రేట్ల షెడ్యూలులతో టెండరు ఫారము, పనుల పూర్తి వివరాలు, టెండరుదారులకు యిన్‌స్ట్రక్షన్స్, కంట్రాక్టుపరతులు పొందవచ్చును. ఈ డబ్బు తిరిగి వాపసు జేయబడదు. ప్రతి టెండరుతో రు 500/-లు డిపాజిటు చెల్లించవలెను. టెండరు పెట్టదలచుకొన్నవారు, మద్రాసు, ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే, బ్రిడ్జి రికన్‌స్ట్రక్షన్ వర్క్స్, డెప్యూటీ చీఫు యింజనీర్‌గారి ఆఫీసుకు వచ్చి అప్రూవు కాబడిన క్వాలిఫికేషన్ సంపాదించి తెలినికొని, అవసరమైన యే ప్లానులనైనను చూచుకొనవచ్చును.

టెండరు కవరుపైన "రేణిగుంట-గూడూరు సెక్షన్ మీద బ్రిడ్జిల పునర్నిర్మాణము" అని వ్రాసి మద్రాసు, చీఫ్ యింజనీర్‌గారి ఆఫీసులో 15-3-1944. మ॥ 12 గం॥ మించకుండ చేరునట్లు టెండర్లు పంపవలెను.

తక్కువ టెండరుగానైనా యే టెండరును గాని అంగీకరింప వలసిన బాధ్యత చీఫ్ యింజనీరుగారికి లేదు.


కాస్-వటి

దద్దులను, రాపులను గొంతు బాధలను పోగొట్టు దివ్యౌషధము.

శ్రీ ఆయుర్వేద సేవాశ్రమము

కలకత్తా - బ్రాంచి - కాకినాడ.

ఏజన్సీ వివరములు:

మెస్సర్సు: గుడ్‌లక్ అండు కంపెనీ

సోల్ ఏజంట్సు, కాకినాడ.

# ఆంధ్రపత్రిక

ఓడు లేయువి యొప్పరించిన, నరవర! యుప్రియము తన మనంబున కగు దా, నొరులకు నది సేయకునికి, వరాయణము పరమధర్మ పథములకెల్లన్.

(మహాభారతము)

1944-వ సం॥ ఫిబ్రవరినెల 13-వ తేదీ ఆదివారము

## ఫలిత ముంటుందా?

"దేశముయొక్క ప్రస్తుతపరిస్థితిని గమనించి, వ్యాకులత చెంది దానిని బాగుపరచుటకు ఏమిచేసిన ప్రయోజనముండునో నిర్ణయించుటకు, కొందరు ప్రముఖనాయకులు కూడ కోరుటచే మా తండ్రి మదన మోహన మాలవ్యాగారు ఢిల్లీలో అఖిలపక్షసమావేశము నొక దానిని సమావేశపరుప నిశ్చయించిరి." అని ఆయన కుమారుడు పండిత రాధాకాంత మాళవ్యాగారు నిన్నటి దినం ప్రకటన చేసిరి. మాలవ్యా పండితు డన్న ఆసేతుహిమాచలం అన్నిపక్షములవారు భక్తిగౌరవములతో ప్రణామము చేసెదరు. ఆయన తన జీవితశక్తి నంతను జాతీయసేవకు ధారపోసిన మహావ్యక్తి. భారతజాతీయతను పునరుద్ధరించిన మూలపురుషులలో నొకడు. కాశీ విశ్వవిద్యాలయం సృష్టికర్త. వృద్ధాప్యము చే ఏర్పడిన దేహఅశక్తతవల్ల దైనందిన రాజకీయ కార్యములనుండి విరమించుకొన్న రాజర్షి. అట్టి శతవృద్ధుకూడ నేడు దేశమునావహించిన నిస్పృహను చూచి తాళలేక తన్నివారణార్థం సాధన మార్గములన్వేషించుటకు నడుము కట్టుకొనిరన్న, ప్రస్తుత రాజకీయ ప్రతిష్టంభన పరిణామ తీవ్రతను యూహించుకొనవచ్చును.

కాని వారు తలపెట్టిన ఈ అఖిలపక్షమహాసభ భారతరాజకీయసమస్యను పరిష్కరింపగలదా అన్న సంకోచము పూర్వానుభవమును బట్టి కలుగక మానదు. భారత ప్రతిష్టంభన తొలగకపోవుటకు కారణము, సాధనోపాయములు లేని లోపమే మాత్రము కాదని, అందరికీ విదితమైన విషయమే. చివరకు బ్రిటిషుప్రభుత్వానికికూడా తెలిసినదే. అఖిలపక్షమహాసభ అనే పేరుతో సమావేశం కాకపోయినా, నిజానికి అలాంటివి ఈమధ్య ఒకసారికిపైగా జరిగినాయి. వివిధపక్ష నాయకులు తమ అభిప్రాయాలను తెలియజేశారు. ప్రభుత్వ వైఖరిని విమర్శించారు. పరిష్కార మార్గాలను సూచించారు. కాని ప్రభుత్వం చలించలేదు. మొన్న శాసనసభలో కూడా దేశీయాంగసభ్యుడు ప్రతిష్టంభన అంటే ఏమిటీ? అడెక్కడున్నది? అని ప్రశ్నించాడు. అలాంటప్పుడు ఈ అఖిలపక్షమహాసభ ఏమైనా సాధించగలది ఉన్నదా అని సహృదయులు కొందరు ప్రశ్నించటంలో తప్పు లేదు, ఉండదు కూడను.

అఖిలపక్ష మహాసభ అనేది మన మితవాత ప్రభృతుల ముద్దు సిద్ధాంతము. కాస్త ఒడుదుడుకు వచ్చినపుడల్లా అఖిలపక్ష సమావేశ మొకటాన్ని సమావేశపరచటము, తీర్మానములు చేయటము వీరికి పరిపాటి అయిపోయినది. దాని వల్ల సిద్ధించినదేమో కూడ వారు గ్రహించరు. అఖిలపక్ష సమావేశ సిద్ధాంతము నే డంతరించుచున్న ఒకానొకతరగతి, తరములకు చెందిన రాజకీయజ్ఞులకు చెందినది. భారత జాతీయత శిశుప్రాయములోనుండి ప్రభుత్వ ఆసలాంతో తప్పటడుగులువేయుకాలమున కది సరిపోయినది. కాని ఇపుడు పరిస్థితులు మారినవి. భారత జాతీయతకు వ్యక్తిత్వ మేర్పడి ప్రకాశవంతమైనది. సంపూర్ణమైన జాతీయ స్వాతంత్ర్యము ద్వారా ప్రస్ఫుటింప గోరుచున్నది. దానిని అఖిలపక్షసభ సిద్ధాంతనాయకులు గ్రహించనూ లేరు సాధించనూ లేరు. భారత జాతీయతను ఎవరు జీవవంతముగా చేసి దానికి రూప మిచ్చిరో వారే ఈ సమస్యను పరిష్కరించగల సమర్థులు. వారు నేడు ప్రభుత్వ నిర్బంధము నందున్నారు. భారతసమస్యను పరిష్కరించే ఇచ్ఛయుంటే భారత ప్రభుత్వ దేశీయాంగసభ్యుడు మొన్న శాసనసభలో మాట్లాడినట్లు గాక మరో విధంగా ప్రసంగించేవాడు.

కాని ఒకటున్నది. కాంగ్రెసు నాయకులను విడిచినంత మాత్రమున పరిస్థితులు చక్కపడుతాయని అనుకొనుట పొరపాటు. వారిని వదలుటతో ప్రతిష్టంభన అంత మొందదు. వారిని వదలి, పరిపాలనాధికారము భారత ప్రతినిధులకు వప్పచెబితేనే గాని ప్రతిష్టంభన అనేది తొలగదు. ఈ సంగతిని గ్రహించే బ్రిటిషు కామన్‌వెల్తు పార్టీ నాయకుడైన సర్ రిచ్చర్డ్ ఆక్‌లాండుగారు, "వీలయిన తక్షణం; రాజకీయ మిలిటరీ వ్యవహారరీత్యా, భారతదేశం వదలి పోవడానికి కృతనిశ్చయమై యున్న ప్రభుత్వమే భారత ప్రతిష్టంభనను పరిష్కరింపగలద"ని చెప్పిరి. ఇపుడు కాదు. ఇంతలో అలాంటిది జరిగే సూచనలు లేవు. అది లేనపుడు ఎన్ని అఖిలపక్షమహాసభలు సమావేశమైనా, ఎన్ని సూచనలు చేసినా, ప్రయోజనం ఈషణ్మాత్రం ఉండదు.

అదిగాక, మాలవ్యాగారు సమావేశపరచదలచిన సభకు జిన్నాగారు వచ్చెదరా అన్నది కూడ సందేహమే. పాకిస్థాను సమస్యను తరువాత ప్రజానిర్ణయానికి వదలవచ్చునన్న కాంగ్రెసు సూచనను కూడ మాలవ్యాగారు అంగీకరించరేమో? జిన్నాగారు పాల్గొనని సభను ప్రభుత్వంవారు గౌరవంతో చూడరని చెప్పవలసిన అవసరం లేదు.

## ముద్ర లేనిబట్ట ¾ వంతు వశం చేసుకొనబడెను

వస్త్రాలధర తగ్గునని ఆశ

బొంబాయి, ఫిబ్రవరి 11:—

బొంబాయి నగరంలో 70 లక్షల గజములకుపైగా ముద్రవేయబడని బట్ట యీ సాలు ప్రారంభంనుండి అధికారులు వశంచేసుకొనిరి. 1943 ఆఖరుకి నగరవర్తకులవద్ద 350 లక్షల గజాల వస్త్రాలు మిగిలియుండెనని అధికారులు అంచనావేసిరి.

దేశం మొత్తంపైన ముద్రవేయని వస్త్రాలు పంచలు చీరలు కలిపి డిశంబరు మధ్య సరికి 1800 ల. గజాలుండెనని, 1943 జులయి ఆఖరుసరికి 1840 ల. గజాలుండెననియు చెప్పబడెను. 1943 ఆఖరికి ఉన్న వరకులో ¾ పైగా భుక్తపరచుకొనబడెను.

దేశంలో వస్త్రాల ఒద్దిడి వచ్చినప్పటి నుండి చూస్తే, 1942 ఆగస్టు నుండి 1943 మే వరకు విపరీతంగా ధరలు పెరిగి, తరువాత కొద్దికాలం ఒకేరీతియుండి ఆ పిమ్మట తగ్గిపోయినవి.

ధరల మార్పులు యిట్లుండెను:—లాంగ్ 42 జులయిలో 11-15-3, 43 మే 23-10-0, 44 జన—19-15-6. పంచలు 3-11-10, 8-0-3, 5-10-8. డ్రిల్లు—16-11-9, 34-9-6, 23-13-4.

వస్త్రాల కంట్రోలు అధికారులు ధరలు యింకను తగ్గనని ఆశించుచున్నారు.

ఎగుమతి వస్త్రాలకు ధరల కంట్రోలు

ఈ దేశంనుండి విదేశాలకు ఎగుమతి చేయదగ్గ వస్త్రాలకు ధరలు నిర్ణయించుట గూర్చి బొంబాయిలో జరిగిన పెక్ పైలు అడ్వైజరీ బోర్డువారు చర్చించిరనియు, త్వరలో గరిష్ఠ ధరలు నిర్ణయించబడుననియు తెలియుచున్నది. ఎగుమతి చేయదగ్గ వస్త్రాల రకాలు ధరలు నిర్ణయించుటకు ప్రత్యేకంగా ఇన్‌స్పెక్టరులను నిర్ణయింతురు. ఈ విషయం ఆర్థికను వర్తకి రాయబారగర్హమునకుఈవారం తెలుపబడెను.

# మిత్రరాజ్యాల సంధిమాటలు

పసిఫిక్ సముద్ర రంగాలలో మార్షలు దీవులఆక్రమణ ఇంచుమించు పూర్తియైనది. న్యూగినీ దీవియందలి హ్యూన్ ద్వీపకల్పము పూర్తిగ ఆస్ట్రేలియా అమెరికన్ సేనల వశమైనది. బిరోపారంగములయందు, తూర్పున సోవియటుసేనలు బాల్టికు రాష్ట్రములపైకి, పోలండునందు తమ విజయయాత్రను నిర్నిరోధముగ సాగించుచున్నవి. దక్షిణ రష్యాలో సోవియటుసేనలు, నికోపోల్ నగరము నాక్రమించి 2 లక్షల జర్మను సేనను హతమార్చినవి. దక్షిణ యుక్రేన్‌లో జర్మను ప్రతిఘటనకు కేంద్రముగ నున్న క్రివాయ్‌రాగ్‌ను చుట్టుముట్టి శిథిలమొనర్చుచున్నవి. సంగ్రామారంభమునుండి అన్నిరంగములయందును మిత్రరాజ్యముల కిట్టి విజయపరంపరలు మరియే ఒక్కవారమునందును లభించియుండవు.

### బాల్టిక్ విజయాలు

వీనిలో రష్యారంగమున పోలండునందు సోవియట్ సేనల పురోగమనము కొన్నివారములుగ జరుగుచున్నదే. దానివలన మరికొంతభూమి రష్యను ఆక్రమణక్రిందకు వచ్చుటతప్ప, యుద్ధవ్యూహమునం దెక్కువ మార్పులు గల్గించియుండదు. కాని ఉత్తర రంగమునందును, దక్షిణమున నీపరుప్రాంతమునందును సోవియటుపురోగమన మట్టిదిగాదు. ఉత్తరమున లెనిన్‌గ్రాడు నుండి పశ్చిమముగ చొచ్చుకొని వచ్చుచున్న రష్యనుసేనలు నార్వావదిని దాటి ఎస్తోనియాలో లూగాసదిని సమీపించుచున్నవి. మరికొన్ని సేనలు, తూర్పునుండి లట్వియా రాష్ట్ర సరిహద్దులపైకి జనుచున్నవి. బాల్టికు రాష్ట్రములను, ప్రస్తుతము అందు ఎస్తోనియా, లట్వియారాష్ట్రములను ఆక్రమించుట వీరి లక్ష్యమని వేరుగ చెప్పనక్కరలేదు. రష్యను లీప్రాంతమున సాధించిన విజయములవలన లెనిన్‌గ్రాడునకు పడమరగ బాల్టిక్‌తీర మిప్పటికే సోవియటులచే నిక్కినది. ఇంతవరకును ఫిన్లండు సింధుశాఖయందు, కట్టువడియున్న సోవియటు నౌకాదళ మిపుడు స్వేచ్ఛగ బయటకు వచ్చి రష్యను యుద్ధవ్యూహమున తోడ్పడవచ్చును- రష్యనుయుద్ధనౌకలు, బాల్టికు తీరపు శత్రుస్థావరములను అగ్నివర్షమునకు గురిచేసినచో, వారిసేనలు ఇదివరకుకంటె ఎక్కువ వేగముతో ముందుకు సాగగలవు.

### ఫిన్లాండు సందిగ్ధ స్థితి

అంతియగాక, జర్మనీనుండి ఫిన్లాండుకు సముద్రముమీదుగా ఆయుధ సామగ్రిని, సేనలను రవాణాచేయుచున్న నాజీనౌకలను అరికట్టగలవు. ఈ సముద్రపు రహదారికి ప్రమాద మధికమైనకొలదియు, ఫిన్లాండు జర్మను సహాయము తగ్గి దుర్బలమై పోవును. అందుచే ఫిన్లాండు, ముందుగనే, జర్మనీని వదలి రష్యాతో విడిసంధి గావించుకొనుటు త్తమమని భావించినను ఆశ్చర్యముండదు. ఇట్టి విడిసంధి సోవియటు నాయకుల కింతవరకును ఇష్టములేదను విషయము నిజమే. కాని తప్పని సరియైనపు డేమిచేయుదురు.

### యుక్రేన్‌లో జర్మనులకు ప్రమాదం

దక్షిణమున యుక్రేన్‌నందు, నికోపోలు పట్నము మింతవరకును జర్మనులకు ప్రధాన కేంద్రములలో నొకటిగ నున్నది. నికోపోల్‌ను, క్రివాయిరాగ్‌ను జర్మను రక్షణ శ్రేణి కనుట ప్రధానమగు రెండు బురుజులని చెప్పవచ్చును. వీనిలో నొకటి పడిపోయినది. రెండవది మిగిలియున్నది. రష్యనుసేనలు, దాని నపుడే చుట్టుముట్టుటకు ప్రయత్నించుచున్నవి. క్రివాయిరాగ్‌ను గూడ సోవియటు లాక్రమించినయెడల, ఇక నీపరునది మలుపునందలి జర్మనువాహినుల స్థితియంతయు ప్రమాదకరమగును. ఈ ప్రమాదమును తప్పించుకొనుటను నాజీలు ఎట్టి నష్టములకైన సహించి భీకరముగ పోరాడెదరు. నిజమే. కాని గతవారపు పోరాటములలో 2 లక్షలవరకు సైన్యమును, అపారమగు ఆయుధ సామగ్రిని గోల్పోయి చెల్లాచెదరైపోయిన జర్మనులు మళ్లీ ప్రాంతమున ఎక్కువరోజులు ప్రతిఘటింపగల్గుట దుస్సాధ్యము.

### ఇటలీ యుద్ధపరిస్థితులు

రష్యాలో సోవియటుపురోగమనములో పోల్చినయెడల ఇటలీ రంగములయందు బ్రిటిషు అమెరికను సేనల పురోగమనము నిరుత్సాహకరముగ కనుపించకమానదు. ఇటలీ తూర్పుతీరమున కాసినో పట్నమును మిత్రసేనలు సమీపించి 2 నెలలైనది. కాని ఇంకను కాసినోనగర వీధులయందే పోరాటము జరుగుచున్నది. కాసినోకు 50 మైళ్లు ఉత్తరముగను, రోమునకు 30 మైళ్లు దినవగనున్న నెట్టూనో-అంజియో చేవునందు మిత్రసేనలు దిగి దాదాపు నెలరోజులుగా వచ్చుచున్నవి. అవియింతవరకు రేవుచుట్టును 80 మైళ్లు కైవారము గల ప్రదేశమునుమాత్రము దిగిన కొలది రోజులలోనే ఆక్రమించుకొనినవి. ఇంతలో నాజీనాయకులు తమ సన్నాహముల పూర్తి చేసుకొని, అంజియోవద్ద మిత్రస్థావరములపై తీవ్రమగు తిరుగుదాడుల ప్రారంభించిరి. మా ప్రత్యేక అంతర్జాతీయ విలేఖరి నాటినుండియు మిత్రపురోగమన మించుక కష్టమైపోయినది. మిత్రబలములు శత్రుదాడుల నన్నింటిని తిరుగగొట్టుచున్నను, మిత్రసేనలస్థితి క్లిష్టమగుచున్నటుల వార్తలు దెలుపుచున్నవి.

### అంజియో యుద్ధం

అంజియోవద్ద జరుగుచున్న పోరాటము చాల ముఖ్యమైనది. దీని ఫలితములపైనే, ఇటలీయందు, జరుగవలసిన యుద్ధంయొక్క భవిష్యత్తు చాలవర కాధారపడియుండును. మిత్రసేన వీరంగమున నోడిపోయి, తిరిగి ఓడల నెక్కవలసివచ్చుచో, మిత్రవిజయమునకు పెద్దదెబ్బగ పరిణమించును. ఇటలీలో సర్వోన్నత విజయములకొరకు, ఇట్టి దద్దరదోవలపద్ధతిని వదలి, ఇదివరకువలె, దక్షిణమునైనా పునుండి పైకి చొచ్చుకొనిపోవు పద్ధతినే అవలంబింపవలసివచ్చును. ఆ విధముగ ఇటలీనంతయు నాక్రమించుసరికి, అపారమగు నష్టముల ననుభవింప వలసి వచ్చుటయేగాక, చాలకాలము పట్టి, పుణ్యకాలము దాటిపోవచ్చును. ఈ విషయమును నాజీనాయకులకును మిత్రనాయకులకును గూడ పూర్తిగ దెలియును. అందుచే నిచట విజయము సాధించుటకు ఉభయపక్షములును గూడ బ్రహ్మాండమగు ప్రయత్నము లొనర్చితీరెదరు.

### మిత్రసేనానుల పోరాటము

కాని, మిత్రనాయకులు ఆంజియోయందు దిగుటయందు ప్రమాదకరమగు సాహసమును గన్పరచిరనుట తప్పుగాదు. దిగువను ఉభయసేనలు పోరాడుచుండ, సముద్రము మీదుగా యెగువను దిగి శత్రువును వెనుకనుండి బెదరించు నీవ్యూహమును జపానీయులు మలయాసంగ్రామమున విరివిగ నుపయోగించి విజయము సాధించిరి. దానినే ఇటలీలో నిపుడు మిత్రనాయకు లవలంబించి ఆంజియోయందు దిగిరి. కాని జపానుసేనాను లెపుడును, యుద్ధరంగమునకు కొలదిమైళ్ల ఎగువనుమాత్రమే తమసేనలను దింపెడివారు. ఈ దూరము చాల స్వల్పమగుటచే, ఉభయశత్రుసేనలమధ్య చిక్కుకొనెదమను భయముచే మలయాలో మనసేనలు వెనుకకు ఉపసంహరించుకొనవలసివచ్చెను. ఇటలీయందు మిత్రనాయకులిపు డటులగాక, కాసినోకు 50 మైళ్లు ఎగువ నీసేనల దింపిరి. కాసినోవద్దనున్న సేనలును ఆంజియోవద్ద దిగినసేనలును ఇన్నిమైళ్లుదాటి కలియవలెనన్న చాలకష్టసాధ్యమగు కార్యము ఈ విషయమును, నాజీసేనానులు గమనించి, కాసినో ప్రాంతపుసేనల నుపసంహరించుకొనుటకు బదులు అచట తమ ప్రతిఘటనను మరింత యెక్కువచేసిరి. ఆంజియోవద్ద దిగిన మిత్రసేనల నిరోధించుటకు మరికొన్ని బలముల నచటకు బంపిరి. తత్ఫలితముగ ఆంజియోవద్ద దిగినమిత్రసేనలు - ఇతరరంగములయందలి తమబలములు వచ్చి కలుసుకొని సహాయమొనర్చునను ఆశలేకుండ-ఒంటరిగ పోరాడవలసి వచ్చినది. అందుచే మిత్రనాయకు లీకొత్తరంగమున యుద్ధఫలితములను గురించి ఆతురత చెందుటయం దాశ్చర్యము లేదు. కాని ఇచట గూడ శత్రువులపూర్తిగ దిరుగగొట్టి రోమునగరము పైకి విజృంభింపగల్గు నెడల, నిది మిత్రమండలికి బ్రహ్మాండమగు విజయముగ ప్రశంసింపబడు ననుటకు సందియములేదు. అపుడు బిటిషు- అమెరికాలు ప్రారంభింప నున్న రెండవరంగమున గూడ మిత్రబలము లవలీలగ జయింపగలవని నిశ్చయముగ చెప్పవచ్చును.

### జర్మనీకి సంధిషరతులు

ఐరోపాలో రెండవ రంగము ఇంకను ప్రారంభముగాక పోయినను, మిత్రరాజ్యతంత్రము అపుడే విజయానంతరసమస్యలయందు నిమగ్నమైపోవుచున్నది. పరాజితమగు జర్మనీకి విధింపవలసిన సంధిషరతులను బ్రిటను ఇదివరకే తయారుచేసినదట. అమెరికాయును రష్యాయును గూడ తమ కుచితమని తోచిన షరతుల ప్రణాళికల నిర్ణయించినవి. ఈ మూడు ప్రణాళికలను-ఐరోపా సలహా సంఘమునకు అందచేసెదరట. ఈ సంధిప్రసంగముల జూపగా, జర్మనీతో బ్రిటిషుప్రముఖులు కొందరిదివరకే సంప్రదించుచుండిరను వదంతులయందు కొంత నిజముండునేమో యని కొందరు భావింపవచ్చును. కాని ఈ విషయమున రాజ్యత్రయమున కేకీభావముండకను కుదరలేదు. ఐరోపా సలహా సంఘమున నున్నదీ మూడు రాజ్యముల ప్రతినిధులే. కనుక అచట సంప్రదించుకొని మూడురాజ్యములకును అంగీకారమగు షరతులను దేల్చి, జర్మనీకి విధించెదరు. అనగా, సంగ్రామానంతరము ఐరోపా దేశములయొక్క భవిష్యత్తు నీమూడు పెద్దరాజ్యములను నిర్ణయించునన్నమాట. ఐరోపాఖండ విభజనను గురించి రష్యాకును బ్రిటను, అమెరికాలకును ఇంతవర కేకాభిప్రాయము లేదు. ప్రతిదేశమును, తన పలుకుబడిని, ప్రాబల్యమును అధికమొనర్చుకొనుటకు ప్రయత్నించుచున్నది. సోవియటు రష్యా, తన రాష్ట్రములు కిటీవల నొసగిన విదేశాంగ వ్యవహారముల స్వాతంత్ర్యము అమెరికా, బ్రిటనులయందు దివరకే అనుమానముల గలుగజేసినది. ఐరోపాలో ఎక్కువ రాష్ట్రములను తనవైపు తిప్పుకొనుటకును, ఎక్కువపలుకుబడిని సంపాదించుకొనుటకును ఈ సంస్కరణ లుద్దేశింపబడె నని కొందరి అనుమానము అట్టిచో నీ మూడు పెద్ద రాజ్యముల కెంతవరకు ఏకాభిప్రాయ మేర్పడునో, తమను సంప్రదింపకుండ ఈ మూడు ప్రభుత్వములే ఐరోపారాజకీయముల నన్నింటిని పరిష్కరించుట చిన్న రాజ్యములకెంతవరకు రుచించునో చూడవలసియున్నది.

### మధ్యప్రాచ్యంలో అమెరికా ఆశలు

ఈలోపుగ, అమెరికా, మధ్యప్రాచ్యమున, అందు ముఖ్యముగ పర్షియా, ఈరాక్, ట్రాన్స్ జోర్డెనియా మొదలగు దేశములలో నూనెగనుల గుత్త ఏర్పాటులు పూర్తియగుచున్నవి. టెహరాన్, కెయిరో సమావేశములలోనే బ్రిటిషు, అమెరికను, సోవియటు రాజ్యనాయకు లీ విషయమై సంప్రదించుకొని నిర్ణయములను గావించుకొని రనియు దెలియుచున్నది. దానినిబట్టి ఇకమీద పైమధ్యప్రాచ్యదేశములు అమెరికా పలుకుబడిలోనికి చేరవచ్చును. ఇది జరుగుచో, 50 ఏండ్లుగ అమెరికను నాయకులు మధ్యప్రాచ్య ఆఫ్రికా దేశములపై పెట్టుకొనిన ఆశలు ఫలించును. (12-2-44)

## నూలుపై లాభం తగ్గించుట

ఖర్చులపై 15% ఎక్కువకు మాత్రమే విక్రయించాలి

ఢిల్లీ, ఫిబ్రవరి 12:—

ప్రత్తి వస్త్రాలు నూలుకంట్రోలు ఆర్డరు ప్రకారం 31-12-43 తే టెక్స్‌టయిలు కమిషనరు గావించిన ఉత్తరువును సవరించుచు యిట్లు ప్రకటించిరి: వస్త్రముల చిల్లర విక్రయం ధర ఫాక్టరీధరకు పైన నూటికి 20% చేర్చియు, నూలుకి 15% వంతు చేర్చియు నిశ్చయించవలెను.

### వాయిదా బేరాల నిషేధం

ప్రత్తి వస్త్రాలు నూలువాయిదా వ్యాపారనిషేధం ఉత్తరువు సవరణ చేయబడెను. ఈ సవరణప్రకారం ఫార్వర్డు కంట్రాక్టులు రెండుసారులకు మించి మూడోసారి యితరులకు మార్చబడరాదు.

## యం. యస్. యం, యస్. ఐ. రైల్వేలు

రాబోవు ఏప్రిలు నుండి ప్రభుత్వం తీసుకొనును

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:

1945 డిశంబరు 31 వ తేదీని ముగిసే యం. యస్. యం, యస్. ఐ. రైల్వేల కంట్రాక్టులను ప్రభుత్వంవారు 1944 మార్చి 31 వ తేదీతో ముగింపజేసి ఏప్రిలు 15 వ తేదీని పై రైల్వేలను తీసుకొంటారు.

### బెంగాలు అసెంబ్లీ

కలకత్తా, ఫిబ్రవరి 11:—

ఇతర సరకుల ధరలనుబట్టి బియ్యము వడ్లు, జనపనార ధరలను ప్రభుత్వమువారు నిర్ణయించ వలెనని నేటిదినము బెంగాలు అసెంబ్లీలో ఒక అనధికార సభ్యుడుపపాదించిన తీర్మానం నిరాకరింపబడెను.

### నుదనపల్లి బస్సుయజమాని ఆత్మహత్య చేసుకున్నాడు

ఫిబ్రవరి 10: మదనపల్లినుంచి గర్నిమిట్టకుపోయే బస్సుయొక్క యజమాని యస్. గఫార్ ఖాన్‌గారు 2 సంవత్సరాలుగ క్షయరోగంతో బాధపడుతూవుండి నిన్నటిరాత్రి భరించలేక తనయింటి పెరటిలోవున్న చేదబావిలో పడి ఆత్మహత్య చేసుకున్నాడు. శవ పంచాయితీలో ఆత్మహత్య చేసుకున్నాడని తీర్మానించబడినది. ఇతని అకాలమరణానికి యితని భార్యా యిరువురు కుమార్తెలు విలపిస్తూ వున్నారు. (స్వ. వి.)

### వైస్రాయిగారి రాక

మదరాసు, ఫిబ్రవరి 12:—

వైస్రాయి దంపతులు మదరాసునకు వచ్చేవారాంతమున రానున్నారు. మదరాసునుండి కోయంబత్తూరు మధురలకు గూడ పోయెదరని తెలియుచున్నది.

### కృష్ణా కలెక్టరుగారి సెలవు

అస్వస్థతవల్ల కృష్ణాకలెక్టరు రా. బ. మహంతిగారు సెలవుపెట్టిరి.

## మదరాసు రేడియో

13-2-1944 ఆదివారం

(వి. యు. యం. 211 మీ.) ఉ. 8-30 మ. 1-0 జాతకవిశ్వనాదన్ 9-0 పండిత్ తెలుగు జాకీ మ. 1-40 రికార్డులు 2-10 యం. వి. నాగరాజు 2-30 ఏ. వి. ఆర్. వాద్యగోష్ఠి 3-0 రికార్డులు సా. 5-30 సి సుబ్బయ్య (ఫిడేలు) 7-0 యం. వి. నాగరాజు 7-45 త్రోతం పరిచయం 7-50 వాచని (వివిధ) విస్తోదకార్యక్రమం 8-0 సి. మహాదేవఅయ్యరు 8-45 సి. సుబ్బయ్య (ఫిడేలు)

మదరాసు 2. ఉ. 7-40; మ. 2-5 తెలుగు లోవార్తలు 7-35 రికార్డులు రా 10-0 సి మహాదేవ అయ్యరు

### బొంబాయి ధరలు

బొంబాయి, ఫిబ్రవరి 12:—

| జరిలా ప్రత్తి | నిన్నసాయంత్రం | నేరుపుధ్యాహ్నం |
|---|---|---|
| మార్చివాయిదా | 474-12 | 473-0 |
| మే | 471-12 | 469-0 |
| జూలై | 475-0 | |
| వెండి హాజరు | 123-12 | 123-6 |
| ,,సెటిల్మెంటుబదవాడా | 121-12 | 121-6 |
| బంగారు హాజరు | 71-0 | 71-0 |
| ,,సెటిల్మెంటుబదువాడా | 70-15 | 70-14 |
| నవరసు | 49-1 | 49-2 |

### న్యూయార్కు ప్రత్తి మార్కెటు

న్యూయార్కు, ఫిబ్రవరి 11:—

న్యూయార్కు ప్రత్తి: మార్చి 20-55/20-55: మే 20-16/20-18: జూలై 19-74/19-74: అక్టోబరు 19-33/19-33: డిశెంబరు 19-17 19-17: జనవరి 19-07/19-07 మిడ్లింగ్ హాజరు 21-31: మార్చి (గరిష్ఠధర) 20-58 (కనిష్ఠధర) 20-50

### మార్చి వాయిదా ధరలు

| | |
|---|---|
| నేటి ప్రారంభం వెల | 20-56 |
| గతదినం ,, | 20-62 |
| నేటి ముగింపు వెల | 20-55 |
| గతదినం ,, | 20-58 |

## నోటీసు

శ్రీకాకుళం డి॥ ము॥ కోర్టులో

O. S. 93/40 O. E. P. 392/43.

వాదులు:—మోణంగి శ్రీరాములు వగైరాలు.

ప్రతివాదులు:—పూర్ణయ్య గురుమూర్తివగైరాలు.

ఇందుమూలమున తెలుపునదేమనగా

హీరమండలం సబు డి॥ పక్కుడి భద్రగ్రామంలోని

1 లాటు యు 1-79 ట్లు మెట్ట బంజయున్నూ

2 లాటు యు 6-20 వల్లంన్నూ

3 లాటు యు 0-71 ట్లు మెట్టన్నూ

4 లాటు యు 3-57 ట్లు మెట్టన్నూ

జామలా యు 12-27 ట్లు జమిందారి వాయితీ భూములు శ్రీకాకుళం డి॥ ము॥ కోర్టు యెదుట 17-4-44 తేది ఉదయం 10 గంటల లగాయతు వేలంపాట ప్రారంభమగును. వివరములు శ్రీకాకుళం సెంట్రల్ నాజరుగారి ఆఫీసులో చూడవచ్చును.

శ్రీకాకుళం 9-2-44 } బి. వి. రమణయ్యశెట్టి, ప్లీడరు.


2-వ వారంలో ప్రేక్షకులు తండోపతండాలుగా వస్తున్నారు

10—2—44 గురువారంనుండి

సాగర్ టాకీస్

ఆదివారంవరకు రోజు 3 ఆటలు

ఇతరరోజుల్లో 2 ఆటలు

సా॥ 6-15; రా॥ 9-30 గం॥లకు

ప్రకాశ్ వాయ తయారుచేసిన

భారత పురాణపు దివ్యగాథ

రాంరాజ్య

(లవ-కుశ)

నటించినది: శోభనసమర్థ, ప్రేంఅదిబ్, ఉమాకాంత్, భద్రప్రస

ఊళ్లో ముచ్చట్లు

# "పైరు బాంబులు"

చిన్నపిల్లలుకలిగే ఊహలూ సందేహాలూ ఒక్కొక్కప్పుడు చాలా చిత్రంగా ఉంటాయి. గిన్నెలో వేడినీళ్లు కళకళకాగుతూఉంటే, గిన్నెమీదపెట్టిన మూతా పైకివచ్చేవిరిళ్లు, పైకి ఎగిరిపోతూఉంటే ఆదోరింత విచిత్ర విశేషం విశేషంగా ఒకప్పుడు జేమ్సువాట్సు అనే పిల్లవానికి కన్పించింది. గిన్నెమీదఉన్న మూత ఆవిరి ఎందుచేత ఎగరగొట్టాలి? దాని కింత పొగరెందుకు? అనేటటువంటి పెద్దధర్మసందేహం ఆపిల్లవానికి కలిగింది. దాని పొగరు అణచివేయాలనే సంకల్పంతో తన సర్వశక్తులను వినియోగించి, తనబుద్ధి సామర్థ్యమంతా వినియోగించి, ఆవిరిబలంతో నడిచే ఇంజనుకనిపెట్టాడు. వేడినీరు కాగడం వినోదంగా పరిశీలించిన పిల్లవాడొక ఇంజనీరు అయినాడు. ఆవిరి పొగరుచూచి ఆవిరి పనరుకనిపెట్టాడు. ఇప్పుడీ ఆవిరిపొగరుతోనే పొగబండి నడుస్తోంది. జేమ్సువాట్సు అనే ఆంగ్లేయబాలునకు కలిగిన ఆవిరి సందేహంలోనుంచి పెద్ద రైలుఇంజను పదేహంగా ఆవిర్భవించింది. పర్ ఆయిజక్ న్యూటను అనేపిల్లవాడు ఒక ఆపిల్ చెట్టు కిందకూర్చుండి, చెట్టునుంచి రాలికిందపడిన ఆపిల్ పండును చూచాడు. తొడిమఊడిన పండు క్రింద ఎందుకుపడాలి? పండినపండు పైకి ఎగిరిపోకుండా నేలమీదనే ఎందుకు పడాలి? పైన ఉన్నది కిందకుపడుతున్నదిగాని, కిందఉన్నది పైకిపోదు ఎందుచేత? పట్టుతప్పిన పండుకు క్రిందపడవలసినదే ఎందుకు? పైన ఉన్నవన్నీ పట్టు లేకపోతే క్రిందపడవలసినదేనా? అట్లాగైతే సూర్యుడు, చంద్రుడు, నిరాధారంగా ఆకాశంలో ఉన్నారుగదా, వాళ్లు ఆకాశంలో నుంచి ఊడి కిందపడరేం? మింటినుంచి మంటిపై రాలడంలేదు ఎందుచేత? నక్షత్రాలు, గ్రహాలు అపిలుపట్టు రాలినట్లు, యీపుడమిపై రాలకూడదా? చంద్రుడు ఆకాశంలోనైనా అటుయిటు కదలకుండా ఉన్నాడా? కదులుతూ తిరుగుతూ, మబ్బులలో పరుగెత్తుతున్నాడుగదా, పైనుంచి కిందపడడం? ఈసంశయం న్యూటనకు కలిగింది. ఈ అంతులేని సంశయంలోనుంచి అనంతమైన విషయం కనిపెట్టాడు. అనంతమైన విశ్వంలో అన్యోన్యాశ్రయమైన ఆకర్షణశక్తి ఉన్నదన్నాడు. ఈ ఆకర్షణశక్తికి ఒకలెక్క, ఒక ప్రమాణం ఉన్నదన్నాడు. దూరాన్ని బట్టి, వస్తు పరిమాణము నుబట్టి పరస్పరాకర్షణ బలాబలములు సమ ఉజ్జీలైనప్పుడు, ఎక్కడిగ్రహాలు అక్కడే నెక్కు నెదరకుండా ఆకాశంలోనే, గతులు తప్పకుండా, గమనవేగం తప్పకుండా తిరుగుతూ ఉంటాయని సిద్ధాంతంచేసి లెక్కలు వేసి చక్కగా మాపించాడు. ఈరాద్ధాంత సిద్ధాంతములన్నీ "ప్రిన్సిపియా" (మూలసూత్రములు) అనే పెద్దగ్రంథంగా తయారుచేసాడు. ఆగ్రంథంలో ఒక అధ్యాయంలో న్యూటనకు చాలావిచిత్రమైన సందేహం కలిగింది. నుద్రాన్ని బండీలాగుతున్నదా? బండీని నుద్రం లాగుతున్నదా? అనే విషయం ఒక పెద్ద సమస్యగా చాలా దూరం చర్చించి లెక్కలువేసి. చిట్టచివరకు నుద్రమే బండీని లాగుచున్నదని ఋజువు చేసాడు. "పాత్రాధారమా? ఘృతాధారమా?"అని శంకించిన శాస్త్రజ్ఞుడీ న్యూటను-అతడే మహాపండితుడని మెచ్చి "సర్" అనే బిరుదు ఇచ్చారు. ఆకాశంలో నక్షత్రాలు మిణుకు మిణుకు మంటూ ఉంటాయి ఎందుచేత? అని మొన్న నొక చిన్నవాడు అడిగితే, అసెంబ్లీ సభ్యుడడిగిన కఠిన ప్రశ్నకు జవాబు చెప్పలేక ప్రభుత్వ సభ్యుడు "జవాబు చెప్పడానికి వ్యవధికావాలి" అన్నట్లుగా "అటువంటివి అడగకూడదు" అన్నట్లుగా, అవలించి "ఏమిటీ పిచ్చిప్రశ్నలు? పడుకొని నిద్రపో?" అని ఆజ్ఞాపించి, వాడి సవాలుకు జవాబు చెప్పలేక నవాబులాగున దబాయించ వలసివచ్చింది. కాని, మరు నాడొక ఆంగ్ల జ్యోతిష పండితుని గ్రంథం చదువుతూ ఉంటే అందులో యీ ప్రశ్న కొక పెద్ద ప్రకరణంలో ప్రత్యేక శాస్త్ర చర్చ కన్పించింది. ఆకాశం అంటే శూన్యంగదా, దానికి రంగు అనేది ఉంటుందా? కాని, ఆకాశం నీలవర్ణంగా ఉండడం ఎందుచేత? సముద్రం కూడా నీలివర్ణంగానే ఉంటుంది, ఎందుచేత? ఇది కూడా పిల్లలకిగో అల్లరి ప్రశ్నగానే ఉంది కాని సర్ సి. వి. రామన్ పండితుణ్ణి అడుగండి. దానికి చాలా పెద్దకారణం ఉన్నదంటాడు. "రామన్ ఎఫెక్టు" (రామన్ చూపిన దృగ్భ్రమ)అనేసిద్ధాంతే సారంసాంతంగా చదివితే, సంశయనివారణ మవుతుంది అంటాడు.

ఇంతకూ చెప్పవచ్చిందేమిటంటే, మొన్న నీమధ్య నొకపిల్లవాడు నారింజతొనలు తింటూఉంటే, పొరపాటున నారింజగింజ కూడా మింగేసాడు. వాడి తమ్ముడు అది చూచి, ఆగింజకడుపులోకివెళ్లి కడుపులోనుంచి నారింజచెట్టు మొలుస్తుంది జాగ్రత్త! అని భయపెట్టాడు. ఆమాటకువాడు బెదిరిపోయి అరీజంక్షుద్ధిపొంది తరకుకడుపు పెద్దదై బ్రద్దలై వృక్షంపైకివస్తుందనే దిగులుతో. నల్లితో వెళ్లి చెప్పకున్నాడు. వాడికి కడుపు ఎట్లాఉన్నా, తల్లిగాత్రం పొట్టెక్కలయ్యేటట్లు నవ్వింది. కాని ఆపిల్లవాడి కింకా భయంపోలేదు. గోడెయాదమన్న శేషశాయిబొమ్మను తల్లికి చూపించాడు. శ్రీమహావిష్ణువు బొమ్మఅని. "ఆయనబొడ్డులోనుంచి తామరపువ్వు ఎట్లా మొలిచిందో చూచు" అన్నాడు. "అట్లా నాకుకూడా చెట్టుమొలుస్తుందా" అని భయపడుతూ అడిగాడు.

ఆ ప్రశ్న కిక అర్థం చెప్పడం అనేది తరం కాలేదు. ఆబొమ్మ పిచ్చిబొమ్మ అని చెప్పడానికి నోరురాదు. పిల్లవాడిది మాత్రం పిచ్చిప్రశ్న యని తోసివేసింది. "నీ కడుపులో ఉన్నాయిరా గంపెడన్ని ఊహలు" అంటూ, అబ్బాయిని పది సార్లు ముద్దుపెట్టుకుంటూ, వాడి నోరు మూసివేసింది.

మొన్న విశాఖపట్నం ప్రాంతం మీదకు జపానువాడి విమానం వచ్చిందనిన్నీ పొలాల్లో బాంబులు వేసిపోయిందనిన్నీ పత్రికలోని వార్త చదువుతూ ఉంటే, ఒక పిచ్చిపుల్లయ్య పక్కనే కూర్చుండి చదివినదంతా విన్నాడు. "పొలాల్లో బాంబులు వెయ్యడం ఏమిటి? కొంపతీసి, వాడీ బాంబులు తెచ్చి మన నేలలో నాటడంలేదుగదా? పురాణాల్లో చెప్పినట్లుగా, రక్తబీజుడనే రాక్షసి ఉండేవాడుట. వాడి రక్త బిందువులు నేలమీద పడితే, ఆబిందువులోనుంచి ఒక్కొక్క రాక్షసి మళ్లీ పుడుతూ ఉండే వాడుట. కొంగతనంగావచ్చి పొలాల్లో ఉన్న మన పైరు నాశనంచేసి, బాంబుల పైరు వేస్తున్నాడేమో?" అన్నాడు. "పైరుబాంబులనికూడా ఉన్నాయంటకాదూ?"అని ఇంకో జెర్రిపెంగళప్ప చర్చ సాగించాడు. కొన్ని బాంబులు కిందపడితే మంటలు పైకిలేస్తాయి. ఆ మాట నిజమే. వాటినే చిచ్చుబాంబు లంటారు. కాని, వాటికే పిల్లు పైరు బాంబులని పేరు పెట్టి, ఆ పేరు నొక్కి నోట పలుకలేక "పైరు బాంబులు" అనే మాటను పైరుబాంబులని ప్రయోగిస్తున్నారు. ఆఖరుకు పొలాలలో బాంబులనెట్లు మొలిచి బాంబులువిరిగి పైరు అయ్యేటందుకై మాయలమరాటీలాగున జపానువాడు, పైరుబాంబులు కూడా వేస్తున్నాడనిన్నీ అయకనే వాడు వేసే బాంబులు పొలాలలో పడినవనిన్నీ అన్వయించి తేల్చుమాచేసారు. వాళ్లకే కాదు. చాలా మంది పెద్దలహా ప్రభువులహా యుద్ధ సమయంలో బుద్ధి పెడత్రోవల బట్టుతూ ఉంటుంది.

భావసంచారి

# వారఫలాలు

దైవజ్ఞులు శ్రీరానినూతల ఆంజనేయులు

ఫిబ్రవరి 13-తేదీ మొ॥ 19-తేదీ వరకు

[అగ్నిభయములు అన్నలగ్న, రంధ్ర (గోచార) లగ్నములనుబట్టి గ్రహింపవలెను. రాశిచక్రాన్ని అనుసరించి ఫలితములు మారవలెను. గుణ పరదు ప్రయాణములు కింద చూడుము.]

## గ్రహస్థితి

రవి. (శుంభం), చంద్రుడు (కన్య, తుల, వృశ్చికం), కుజశనులు (వృషభం), బుధుడు (మకరం) గురువు (కటకం) శుక్రుడు (16 నుండి మకరం).

## ధరలు

గ్రహబలపరీక్షణముల ననుసరించి వ్రాయడినవి. కేవలము అనుసరణీయములుకావు)

## పట్టు, ప్రత్తి, (నూలు)

పట్టునిలచియుండును. 16 నుండి శుభ్రచలనము. తాత్కాలికముగా కొంతమార్పు కలిగించును. మార్కెటు గమనించుట అవసరము. నూలు, వస్త్రములు నిలచియుండును.

## వెండి - బంగారాలు

బంగారు స్వల్పవారలతో నిలచియుండును. వెండిస్వల్పాపసములు హెచ్చును. చలామణి అస్థిరము. వారాంతమున కొనుట లాభకరము.

## ధాన్యములు - ఆహారవస్తువులు

పొల్లుధాన్యములు (వరి మొ॥) కొంచెము నందగించును. వేరుశనగ, అవిశె (మొ॥ నూనెపప్పులు) క్రమేణా ప్రోత్సాహము పొందును. కొని 4 వారములు మసాలవస్తువులు క్రమేణాధర హెచ్చును.

## విశేషములు

13. ఆదివారం హస్త నూతనయత్నానికి ప్రయాణానికీ, యంత్రాగారాది నిర్మాణానికి, ఉదయం 10. 15 లకు అనుకూలం.

## లగ్నఫలాలు

**మేషం(అశ్విని, భరణి, కృత్తిక 1పాదం,)**

ఈవారంలో పంచమాధిపతి లాభంలో ప్రవేశించి పంచమాన్ని చూడడంశుభ సూచకం. స్పెక్యులేషన్ లాభకరంగాయుండడం, వృత్తివ్యాపారాల్లో ఉత్సాహం, తృప్తీ కలిగే సూచనలున్నవి. ప్రయాణం, నూతన యత్నం, ముఖ్యరుచు వ్రాతలూ, అవసరమైన సమాజకార్యాలూ 16 వరకు మంచి ఫలితం ఇవ్వకలవు. 17. 18. మనోజాగ్రుప్త ప్రయత్నభంగం.

**వృషభం (కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1, 2 పాదాలు)**

ఈవారంలో లగ్నభాగ్యాధిపులపరివర్తనం గమనించవలసిన విషయం. ముఖ్యరంగాల్లో మీ ఉదారభావం వస్తె కలిగిస్తుంది. వ్యాపారాల్లో మీ భావప్రవేశపన సరియైనదిగా యుంటుంది. కుటుంబంలో గణుతించతగని అనారోగ్యాలూ, అభిప్రాయభేదాలూ కలుగుతవి. ఆర్థికంగా గడ్డుబాటు కలుగుతుంది. 15.16. పరిష్కారలాభం, విజయం. 17 18 ప్రయాణం తృప్తి. ఆనందం.

**మిథునం (మృగశిర 3,4 పాదాలు,ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు)**

ఈవారంలో 16 నుండి శుక్రునికి మకర ప్రవేశం మీ పరిశ్రమల్లో మేలుకలిగిస్తుంది. లగ్నపంచమాధిపులు అనువమేకాకుండా బుధాదులకు అష్టమస్థితి శుభఫలితాన్నివ్వ కలిగియుండెడిం, పైగావారికి ఉచ్చస్థానపీడనం, కుటుంబంలో శుభకార్య సర్వజనుకు ఈస్థితిని మిగుల యోగిస్తుంది. కృషి వ్యాపారాలు తాత్కాలికంగా కొంతవడక పడవచ్చు. అందువల్ల ఫలితం భంగంకలగదు.

**కర్కాటకం (పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేష)**

ఈవారంలో ఆశ్లేషనక్షత్రం వారికి పుష్యమీనక్షత్రం వారికంటె ఫలితం అనుకూలంగా యుంటుంది. ప్రయాణం, నూతన యత్నాలూ, మిత్రులూ, సహాయకార్యాలూ 17 నుండి మంచిఫలితం ఇవ్వకలిగియున్నవి. ప్రయాణంవారాంతంలో లాభకరం. వ్యాపారాదులల్లో స్వల్ప అనుకూలత కలుగుతుంది. వైద్యుల్ని సేవించాలి.

**సింహం (మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదం)**

ఈవారంలో మీలగ్నాధిపతి ఉపచయస్థుండై పంచమాధిపతి లాభంలో ప్రవేశిస్తాడు. అందువల్ల వ్యాపారాదులల్లో అవకాశాలు కలగడం, కలిగే అవకాశాలను వినియోగించుకో లేకపోవడం కూడా కలుగుతుంది మానసికమితం చెదరకుండా మాటాడుకోవడంవల్ల మేలు కలుగుతుంది. ప్రయాణాలు వీలైనంతవరకు తగ్గించుకోవడం మంచిది. 15 16 శుభవార్త సంతోషం.

**కన్య (ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త చిత్త 1, 2 పాదాలు)**

ఈవారంలో 16 నుండి లగ్నపంచమ, భాగ్యాధిపతుల అన్యోన్య కోణస్థితి ప్రోత్సాహకరమైంది తాత్కాలికంగా ఫలితం కలగలేదని విచారించవద్దు. అభిప్రాయాలు కార్యక్రమంలో యుంచడం అవసరం. నిస్సందేహంగా క్రమేణా మంచిఫలితం అందుతుంది. ధర్మసందేహం వదులుతుంది. ఆముష్మికచింత గతించినదాన్ని మరవడం పురోవృద్ధికి కారణాలు.

**తుల (చిత్త 3, 4 పాదాలు, స్వాతి,విశాఖ 1, 2, 3 పాదాలు)**

ఈ వారంలో సప్తగ్రహ కేంద్రత్వం కన్నా రవి ఉపచయానికి చారం ప్రోత్సాహకరమైన విషయం. పాత్రప్రయత్నాల ఫలం అందుతుంది. ఉద్యమాలు ప్రోత్సాహకరంగా యుంటవి. అష్టమంలో కుజశనుల సమాసత్వం, మీకుకాని, భార్యకు కాని ఆరోగ్యాభంగం, లేక బాధ కలిగించే సూచనలున్నవి. వ్యాపారాదులల్లో త్వర, సాహసం పనికిరాదు. 13.14 వ్యయం 15.16 తృప్తి సుఖం.

**వృశ్చికం (విశాఖ 4 పాదం, అనూరాధ జ్యేష్ఠ)**

ఈ వారంలో లగ్నసప్తమంలో కుజశనుల సమాసత్వం మీకు మిశ్రమ ఫలితాన్నే ఇస్తుంది. రవివారం కూడా అంత అనుకూలంకాదు. కాని గురువూ, ఇతర గ్రహాలూ (బుధశుక్రులు) కొంత అనుకూలంగా యుండడంవల్ల సర్దుకో కలుగుతారు మీకు కాని, భార్యకు కాని తలవని తలంపు బలహీనం కలుగుతుంది. రెండు వారాల వరకూ కొంత జాగ్రత్తతో యుండడం అవసరం కృషి వ్యాపారాలు సామాన్యముగా యుంటవి.

**ధనుస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదం.)**

ఈ వారంలో అన్ని రంగాల్లో కూడా స్థితి ప్రోత్సాహకరంగా యుంటుంది. శిక్షణులకు ప్రతికూలతా కృంగిభంగం అధ్యేయసూచన లున్నవి. వ్యాపారాలలో తాత్కాలికంగా ఫలితం కాన్పించకపోదని విచారించవద్దు. మీ అక్కరం సరితప్పకుండా యుంటుంది. ముఖ్యపరిష్కారాలూ, కోర్టు వ్యవహారాలూ 16 వరకు మంచి ఫలితం ఇవ్వకలవు. ప్రయాణంసాగదు.

**మకరం (ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు శ్రవణం, ధనిష్ఠ 1,2 పాదాలు)**

నిజమైన పరిశ్రమకూ, విద్యకుగల ఫలితం సమయానికితగినట్లు వినియోగించడంలో యుంటుంది. ఈవారంలో అనవసర వ్యవహారాలతో, ఇతరులను విమర్శించడంతో మనోబలాన్ని వృథాపర్చుకోవడంవల్ల సమయంలో కలిగే అవకాశాలు వినియోగించుకో లేకపోతారు. పనుకచింతించడం అవసరం. వృత్తివ్యాపారాలు కొంత అనుకూలంగా కొన్పించకలవు. ఖర్చులు విపరీతంగా యుంటవి. కాని గురుబలం బాగాయుండడంవల్ల సర్దుకో కలుగుతారు.

**కుంభం (ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పాదాలు)**

ఈవారంలో మిశ్రమస్థితి క్రింపట కన్నా కొంత మేలుగాయుంటుంది. మనస్సుకూ శరీరానికీ తాపంకలుగకుండికాని ఓర్పూ, శాంతం, ఆహారనియమం, ప్రయాణాదులు తగ్గించుకోవడంవల్ల మేలుకలుగుతుంది. ఆర్థికంగా కొంత మేలూ, వ్యాపారాదుల్లో ప్రోత్సాహం క్రమేణా హెచ్చుతుంది. వారాంతంలో శుభవార్త. ప్రయత్నలాభం.

**మీనం (పూర్వాభాద్ర 4 పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)**

ఈవారంలో షష్ఠాధిపతి లగ్నాధిపతికి ఎనిమిదవఇంటిలో ప్రవేశంగమనించవలసిన విషయం. మొత్తంమీద ఈవారఫలితం మీదనే 8 వారలకూ ఉత్తరోత్తరా మిశ్రమస్థితి ఆధారపడియుంటుంది. ప్రయాణాదుల్లో డబ్బు విషయమై ఎంతో జాగ్రత్తవహించడం, పెద్దవారి ఆరోగ్యవిషయంలో శ్రద్ధాభక్తులూ అవసరం. ముఖ్యకార్యక్రమం అనుకున్నట్లు నడవదు.

# ఎక్కువ ఆహారం

(3వ పేజీ తరువాయి)

ధాన్యమైన విషయం. స్వదేశీయులాభవాగు 41 ఏండ్లుగా చేసిన పరిశోధనవల్ల వరిపొలపు పచ్చిరొట్టి ఎరువుల పాడిన్ని లేదా పేరుపెసలకిండి నుదపైనవని మంచినీరు పల్లపైపొలములు తోటభూములకూ చేసిన పచ్చిరొట్టి ఉపయోగించాలనీ కొత్తకనుగొనుటలు మందలైనవాటికి ఆమందంపిండి పేరుపెసలకిండి రెంటికీ ప్రశస్తమనీ తేలింది. వ్యవసాయశాస్త్రవారు పచ్చిరొట్టి పైరులనిత్తనాలు తిమడిపోలలో సప్లయిచేస్తూ పేరుపెసలకిండిని కూడా రైతులకు చవకగా సప్లయిచేయడమే కాకుండా డబ్బుపెట్టుబడి పెట్టలేనివారికి తక్కువ అప్పులకింద యిప్పించి ఎంతో సహాయం చేస్తున్నారు. అందు చేత రైతులు ప్రశస్తిగా సుకొని తమపనివుల యెరువుజాగ్రత్తగా భద్రపరచి ఉపయోగించడం, విరిపాలాల్లో వీలువుబట్టి పచ్చిరొట్టిపైరులు పెంచడం, లేదా పైనుంచి రొట్టెలెత్తి దమ్ములోఊరకొట్టడం, పేరుపెసలకిండి వగైరా ఎరువులుకూడా ఉపయోగించడం ఇలా చేసుకు ఎరువులుచేయడంలోకూడా శ్రద్ధవహిస్తే పంటలు ఎక్కువగా పండడానికి యేమీ సందేహంలేదు. అన్నిటికన్నా ముఖ్యం "ఎంచిన ఎరువేదైనా అంటే, యజమానియొ దమే"అన్నట్టు రైతు స్వయంగా పొలంలో కాలెట్టి పనిచేయాలి, చేయించాలి,తత్ఫలితాలనే అన్నియెరువులూను!

రైతు తలుచుకుంటే లాభాన్ని సలబెట్టగలడు. అతనికృషిలో సృష్టి-స్థితి-లయాలున్నాయి. "నిను నమ్మి లోకాలు నిలిచియున్నాయిరా" అంటూ లోకమంతా గంపెడాశలితో రైతువైపు నిరీక్షిస్తుంది. అందుచేత రైతులు నడుముకట్టాలి, ఎక్కువ ఆహారంపండించాలి.


ఉచితము

గాఢంగా నిద్ర పట్టుటకు

అద్భుతమైన శాస్త్రీయ పరిశోధన

మా "వెస్టన్" వాసన చూచినచో గాఢంగా నిద్రపట్టుతుంది. రెండుగంటలవరకు మెలకువరాదు. రెండుగంటలలోపుగా మేలుకోవాలంటే "యాక్షన్"ను వాసన చూపాలి. ఇది హాని చేయదు.

"వెస్టన్", "యాక్షన్" కొనువారికి అందమైన యువతుల ఆర్టుఫోటోల సెట్టు ఉచితమగును. వెస్టన్ సీసా రూ. 2-15-0. యాక్షన్ రూ. 2-15-0. పోస్టేజి వేరు, 3 (2-69).

AMERICAN MAGIC HOUSE,
(A. P.) Halqa No. 22, Amritsar.

బహిష్టు ఆగుదువల్ల నిలిచిపోయిన "రుతుప్రవర్తిని" ఒక్కదినములో గుణపరిచి, ఋతుస్రావమును యథాప్రకారం తక్కువరోగమును. ఖరీదు రు 2/8 పోస్టేజి అ.12. "గర్భనిరోధి" "వర్జిని"శాశ్వతమునకు రు 3 తాత్కాలికం రు1-8 పోస్టేజి అ.12.
Kaviraj R. CHAKRAVORTY. (A. P. M.)
24, Debendra Ghose Road, Calcutta.

స్త్రీ ఆరోగ్యమునకు

శ్రీపతీస్ సమస్తగర్భాశయ వ్యాధులను అద్భుతముగా కుదిర్చి బలమొసంగును

అత్యవసరము

ఒక్క సీసా రు. 2/14/- పోస్టేజి ప్రత్యేకము.

శ్రీపతి ఫార్మసీ, రేవర్లా.

ప్రపంచమంతటా ప్రశంసలు పొందినవి

తలనొప్పి మాత్రలు

చిన్నతనమునుండి విద్యార్థులు వలనగాని, యుద్యోగులు వలనగాని కలిగెడు శిరోవ్యథలకు, జలదోషం, మనోదౌర్బల్యం, నిద్రలేమి, ఆలోచనలు, నరములు బలహీనత, ఉద్రేకములు, మనస్సునకు పరిశ్రమ, ఇవన్నీ నివారించును. 10 రోజులకు రూ 2 8; 20 రోజులకు రూ 4 8; 40 రోజులకు రూ 8... "రిలాక్సులైన్" ప్రత్యేకము. ఇంజెక్షన్ రూ 3 8; ఎక్కువ రూ 3 — (వి. పి. వ్యయ ప్రత్యేకము)

చాదిరకల్ హౌస్ లిమిటెడ్
70, ఎడ్వర్డు స్ట్రీట్ కలకత్తా

A Quick remedy for FILARIA

ARSENO-TYPHOID has been successfully used since 1928 in FILARIAL FEVER, ELEPHANTOID LEG, HAND and every form of FILARIA

ARSENO-TYPHOID

Particulars Free From.
CALCUTTA CLINICAL RESEARCH
CHOWRINGHEE ROAD, CALCUTTA.

సామ్రాజ్య మంతటా

"విధిని సక్రమముగా నెరవేర్చే" సూత్రము యీ సామ్రాజ్యాన్ని నిర్మించింది—అదే దాన్ని నిలబెట్టుతుంది. అలాగుననే మంచి ఉక్కు, మంచి పెంపరు, మంచి పదును యివన్నీ కలిసి గిలెట్ మీకు వాడగల్గిన మిక్కిలి చక్కని క్షౌరముగా చేసినవి. ఏలనా, అది చాలాకాలం పనిచేస్తుంది.

Gillette

గిలెట్ ఉక్కును ఆదా చేస్తుంది.

G 8

ఔషధములు, హెయిర్ ఆయిల్సు, సిరాలు, స్నో వగైరాలకు అన్ని రకాల గాజుసీసాలు ముఖ్యముగా లైలులకు

'పవ' సీసాలు

సరసమయిన ధరలకు కొనుడు.

ది జనరల్ యేజన్సీస్,

61, సిల్వర్ జూబిలీ పార్కు రోడ్, — బెంగుళూరు సిటీ.

Agents for:— SRI DURGA GLASS WORKS,
(Mysore State & Nizams Dominions)

అనంతపురం, దత్తమండలముల కాలేజి

ఇరవదిమూడవ కాలేజిదినము

1944 ఫిబ్రవరి 26 శనివారంనాడు జరుపబడును

పెద్దపెంబర్లపల్ దివాన్‌బహదూర్ వాకర్ ఏ. లక్ష్మీనరసు మొదలిగాగల వి.వి., ఎం.ఎ., ఎల్.టి., ఎస్.ఆర్.సి.టి.ఎ., ఎం.ఎ.ఎ., మద్రాసు యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ ఆధ్యక్షతన వహించబడుచుండుటతో ఇంగ్లీషులోనికి.

పూర్వ విద్యార్థులందరూ దయతో చర్చలు గావించవలెను

రిజిస్ట్రేషన్ఫీజులు కెగ్రరీ వారికి పంపగ్రార్థిచుట



దీర్ఘకాల పరిమళమునకు

మైసూరు చందనసబ్బు

ఎల్లప్పుడు వాడుడు.



ఉచితము

ఏభాషలోనైనా, వైద్యము, హోకిమ్, డాక్టరుగా అనుభవముగాని, నేర్చుకొనవ అవకాశముగాని యుండి తగుయోగ్యతాపత్రములు లేని యిబ్బందిగలవారు యింటిలోకూర్చుండియే తమయోగ్యతకు తగిన సర్టిఫికేట్లు బట్టనే పద్ధతి ఉచితముగా తెలిపెదము. మేమున్న అందరివంటివారలేనే ఇచ్చెదమనీ ఉత్సాహపడక ఒక కార్డువ్రాసి మేలు పొందువాగ్లతో చేరండి

భృగునాడినిలయం,
ఆత్మకూర్ పోస్టు (కర్నూలు జిల్లా.)



మదనకామేశ్వర లేహ్యం

WONDER MADAN KAMESWAR LEHYAM

మహాబలం, నపుంసకత్వ, నిర్వీర్యత, కుక్షి నష్టత, అతిమూత్రము హరించి మిక్కిలి బలాభివృద్ధి, బలము, ధాతుపుష్టి కలిగించును 2 డబ్బిలకాలు. 20 మాత్రల డబ్బి రు. 1/12. వి. పి. రు. 0-9-0. వ్యాపారాన ఉచితము.

పి. శి. ఏ. అండ్ కంపెని,
ఆయుర్వేదసమాజం, పెరిదేపి, (నెల్లూరుజిల్లా)

మదలాన బ్రాంచి:—7, సీనుముదలిపిరి, జార్జిటౌన్. పెద్దటాకీస్ ఎదురుగ.



జ్వరమునకు కార్బిస్ పగుమిక్చర్ ఉపయోగించండి

బాబా అండ్ కో, పి. టి. మద్రాసు



రోజులు మారినవి

క్రీ॥ శ॥ మొదటి శతాబ్దంలో గడియారాలు

TIMES HAVE CHANGED

20 - వ శతాబ్దము

లోపమున్న కాలం మొదలను, అంతర అంతరంగా పూర్వమును, యిసుక గ్లాసులను గంటలు తెలుసుకోటానికి వాడేవారు. ఇవి నీళ్లగడియారాలకంటె గంటలను యెక్కువ ఫలితంగా చూపేవి. ఈ యిరవదవ శతాబ్దిలో శాస్త్రీయంగా-తయారు చేసిన గడియారం ముఖ్యవస్తువైంది. అది కొట్టెలో వుంటాని. నమ్మకంగా పని చేయాలి. చూడటానికి అందంగావుండాలి. ఈ అవసరాలన్ని వెస్టు ఎండ్ గడియారాలు కున్నవి. వెస్టు ఎండ్ గడియారాలు అనేక రకాలలో దొరకుతవి. ఉచితంగా పంపబడే కాటలాగు తెప్పించుకొనుడు.

వెస్టు ఎండ్ వాచ్ కంపెనీ,
బొంబాయి అండ్ కలకత్తా.

మిలా - వెండి తాళి 11" పైజ
పేటెంట్ యెవర్‌లైట్ స్టీల్ .... రు. 150
18-క్యా॥ సాలిడ్ గోల్డు .... రు. 365

మిలా వెండి
పేటెంట్ యెవర్‌లైట్ స్టీల్ .... రు. 175
18-క్యా॥ సాలిడ్ గోల్డు .... రు. 475

రవాణాకు చేసుకునవలసిన ఖర్చులన్ని చెల్లించి చేరుకోలేకపోతున్నట్లు మీ స్థానంలో పున్నంతవరకు పంపటానికి అన్ని ప్రయత్నాలు చేస్తాము.

WEST END WATCH Co
Bombay - Calcutta



శోచనీయమైన విషయము.

కోటా, తదితర నిర్బంధాలవల్ల పైద్యులకు, ప్రజలకు ఏంజియర్స్ ఎమల్షను Angler's Emulsion స్టాకు తక్కువకావడం శోచనీయమైన విషయం.

మార్కెటులకు సరకు సరఫరాచేయుటకు మా కాయకర్తలు పాటుపడుతున్నామని మా ఖాతాదారులందరు తెలిసికొనగోరెదము. కాని యీ యుద్ధ పరిస్థితులవలన, ఒక్కొక్కప్పుడు సరఫరాలు చాలినంత ఉండకపోవచ్చును.

వర్తకులను నిందింపవద్దు—వారు మా పరకులలోటేగనుండా, యితరవరకుల లోటునుకూడా భరింపవలసిన. 'ఏంజియర్సు ఎమల్షన్' 'Angler's Emulsion' సరఫరాలను పొందుటకనీ, మానవ మాత్రుడు చేయగల్గిందంతా వారుచేశారంటే, మీరు నమ్మలేరని యందుతేము. యుద్ధపరిబంధకముల వలన వస్తువులు మితపరుపబడినవి.

ANGIER'S Emulsion



గుణమేచెప్పగలదు

కుముద

స్త్రీల కుసుమ

ఋతుబద్ధము

ఋతుశూల వ్యాధులకు కుముద

గర్భాశయరోగనివారిణి
ఈశ్వరవార్మసీ మద్రాసు



నరములపటుత్వమునకు మహాతాకం పెనివారి

భాస్వర తైలము

(పైపూతకు)

శరీరములో వీర్యగతుడంగిన్న కొప్పుల్లపైనను నిస్త్రాణించు దివ్యౌషధము. ధాతుపుష్టికీ దీనిని పైపూతకువాడి, నాడ్గనచేసిన క్షీణించిన నరములకు పటుత్వము కేకూర్చును.

K. S MEHTA & CO.,
Chemists & Druggists
134 China Bazar, MADRAS.

# శిల్పి

[ కథ ]

'శాసుపో'

ప్రకోపకాలం సమీపించి చిత్రవిచిత్ర వర్ణాలతో కాంతులను ప్రసరిస్తూ, కనకబాణాలే వేళ్ళుగా అర్ధనిమీలిత అక్షియుగళంతో మోకాళ్లమీద నిలుచుగాని తను చెక్కుతూ ఉన్న ప్రతిమదగ్గరగా శిల్పి సుభాసీనుడు. అనతిమాత్రంలో - అదర్శప్రాయమైన లలితాంగి శ్వేతవసనంతో, అర్ధాదివస్త్రావృతమైన మేలిముసుగుతో, తన ఎల్లతో పమిత లైన బాహుజ్వయానికి నాట్యభంగిమల నర్పించి పోఘామీద ఉద్యోగంగా జూగిలబడింది. పరంతేయారయింది ప్రతిమ. మిగిలివదానికి తూర్పాది పరికరంతో చిత్రం తీసికొంటూ సవరించుకొంటున్నాడు...

"కొంచెం తెలుపెత్తాలి. చుబుకం పరిశీలనపడటంలేదు. వెనుకకు వ్రాలితే ఒకింత పరిపోతుంది...అంతే...ఆకాలిమీద నున్నెత్తు పరిగా వ్రాలటంలేదు...స్మితాననంవిలాసరేఖలలో జలకాలలాడేట్లు ఆదర్శంగా ఉండాలి...ఎడమచేయి కొంచెం కుడివైపుకు తిరిగి వంగిపోతే...అలాగే...అవాంగపీక్షణాలు హృదయం మీదికి పోవాలి..."

"ఎంతకాలం మీలా ఉండాలి నేను?"

"ఏపోయింది. రెండునిమిషాలల్లో చిత్రం తయారుచేసికొంటా. మళ్లీ రేపు ఉదయం దాకా నీ విలా కూర్చోక్కర లేదు."

అని సంభాషిస్తూ చిత్రం దిద్దికొంటూ, చెక్కుతున్న ప్రతిమను తీక్ష్ణంగా పరిశీలిస్తున్నాడు. ఆమె ఇంకా అలా కూర్చోలేకపోయింది.

"ఇక అవశిష్టాన్ని రేపటికి వాయిదా వేయండి"

"అలాగే దేవి ఆజ్ఞ శిరసావహిస్తాను."

"చాల్లెండి మీకుకాగా అగిపోయింది ఇంకాకటినించీ వేధించుకుతిన్నారు. ఇక మీకూ విసుకు పుట్టినట్లుంది పరేవని అంగీకరించారు. లేకపోతే వదలి పెట్టేవారేనా?"

"శిల్పోద్యోగాన్ని ఆరాధించే పర్యంతమూ నీ వేమన్నా మాయమాటాడటానికి వీలులేదు"

"ఈ పోకిరీమాటలు మానెయ్యండి. ఎవరన్నా వింటే నవ్విపోతారు"

"యథార్థం చెప్పి నేవవ్వెందుకవస్తుంది?"

"ఇకోకటా పైగా. పరే కానీయండి మీరు ఆవిగ్రహాన్ని ప్రేమిస్తున్నారా, నన్నా?"

"ఉభయులనూ"

"ఆ దెబ్బ కుదురుతుంది. నన్నీపురాలితో తుల్యమా నేన?"

"కాకపోయినా, నీవల్ల ఉద్భవించినది కాబట్టి శిల్పప్రతిమనుకూడా ప్రేమించటం నావిధి."

"అయితే నన్ను నిరాదరం చేసికొన్నట్లేనంటారు?"

"ముఖ్యంగా శిల్పానికి నమస్కారాగాఉంటాడని. జగదేకసుందరిని వేరితెలుపుతో భావించటం పొరపాటుకిమీ అదే నాకారణం."

"పరే నేకొకటి కోరుకోవాలి, ఇస్తానని వాగ్దానం చేసినపక్షంలో చెప్తాను."

"అలాగే. నీకివ్వక నేనేంచేసుకోవాలి?"

"ఇది మీప్రథమచిత్రమేకదూ?"

"అవును."

"మీ చిత్రాలకన్నింటికీ ఆదర్శంగా కూర్చున్నందుకు మీప్రథమశిల్పాన్ని నాకే ఇచ్చివేయాలి. ఇస్తారు కదూ...వాగ్దానం చేశారు"

"అక్కర్యా ఇస్తాను. ఇంతేనా నీకోరిక? మరేమో నా కలలికొనిది కోరతానేమనుకొన్నాను."

"ఇక మీ శిష్యుంచచ్చినట్లు వేధించండి. అత్యంతోత్సాహంతో కూర్చొంటాను. నా కేపాటిశ్రమా లేదు. ధన్యురాలనై నా కీఘడియనుంచీ..."

ఇలా ఇష్టాగోష్ఠిలో కాలచక్రం క్రమంగా వదలిపోతున్నది నవాంబుదాలతో గగనమలంకృతమైనది. అంబుదాల్లో ఉదకము లేకలేదు. కాని పందువెన్నెలలో స్వచ్ఛంగా ప్రకాశిస్తున్నవి. మధ్యమధ్య మేఘఖండాలకు ఓడిపాయి చంద్రుడు పరుగెత్తుతున్నాడు. కాని శరచ్ఛేషము ఆకస్మికంగా వర్షావతారమెత్తితే?...

శిల్పం క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నది. అంతా తయారైనట్లే ఎంచవచ్చు. చిలువలు పలువలు వేసి విరాజిల్లుతూ ఉండే ఆప్రతిమను తేరిపారగా చూచి ఒకనాటి యుషోదయవేళలో భర్తతో ముచ్చటించదలచింది. దగ్గరచే మెరుగులు, వన్నెలు పెట్టుతూ దరహాసంతో ఆలోచిస్తున్నాడు. ప్రత్యర్థకాలను ప్రసరింపజేసే దృక్కులతో ప్రేయసి చెంతనే నిల్చున్నది. క్రీగంటితో నామెను, ఏమిటినీ అభిప్రాయమన్నట్లు అవలోకించినాడు.

"ఆమెట చూడండి ఎలా చేశానో. ఎడంచేతిమీదికి అంతే కిందగా వస్తే ఏంబాగుంటుంది? కొంచెం కుడిప్రక్కకు లాగాలి. కైశికిబంధం అంతే ఘట్టిగా బంధింపబడితే స్వీయ్య ఎలా కుదురుతుంది?"

"ఇదికూడా సజీవేనని భ్రమపడుతున్నావా?"

"అలా ఉండకపోతే ఏంబాగుంటుంది. నా కివ్వాలసిన కానుకకై నా నే కోరుకొన్నట్లు తెలుపాలి...చేతిని కొంచెం వాలిస్తే...!"

అని ఏమేమో సలహా లిచ్చింది. శిల్పియైన ప్రియునకవన్నీ నచ్చినై. తదనుగుణంగా చిత్రించటానికి పూనుకొన్నాడు...శిల్పం చాలవరకు పరిపూర్ణమైనది....

ఒకనాటిసదోషకాలంలో శిష్యుని పరామర్శించటానికి గురు వేంచేసినాడు. శిష్యుని భార్య గృహకృత్యా లేవో నిర్వర్తించుకుంటున్నది. మణివేదికమీద ప్రతిమ దీపకాంతిలో జేదీప్యమానంగా వెలుగుచున్నది శిష్యుని ప్రతిభావ్యుత్పత్త్యభ్యాసాలకు గురువు మురిసిపోయి, ముగ్ధుడైనాడు. కాని ఆ ప్రతిమ ఎవరిదో తనకు సరిగా బోధపడలేదు. చీకటి తన కృష్ణవస్త్రాన్ని మెలమెల్లగా పరుండబెట్టసాగింది. ప్రశాంతత ఆశాంతరాల నాలకించింది. చిరునవ్వుతో గురువు,

"నీవు చేసిన శిల్పాలను చూసిపోవటానికి వచ్చాను."

"ఇదే నాప్రథమకృతి."

"సదీరంగా తెచ్చావు. ఎంతకాలం పట్టింది నీకు?"

"మీదగ్గరనుంచి సెలవు తీసికొని, వెంటనే స్నాతకుడినై ప్రారంభించాను. ఇప్పటికిదిగా ఇదిగ."

"గురుదక్షిణ త్వరలో అందజేస్తే సంతోషిస్తాను. ఇంకా నా కాయుర్దాయము ఎంతో లేదుమరి"

"....."

"ఏమిటి ఆలోచిస్తున్నావు? ప్రస్తుతమీ ప్రతిమ నీయదలచుకోలేదా? అవును. ఇంతి సౌందర్యంతో తయారుచేసినదానిని వదలుకోమంటే నేను మాత్రం వదలుకోలేను. ఊరికే మాటవరసకు. జ్ఞాపకంచేశాను. దక్షిణ కేమిటే...ఆసంగతి విస్మరించు. ప్రథమశిల్పాన్ని ఇస్తానని నువ్వు పలికినా ఆశొందరలో, ఫరవాలేదు. తర్వాతిప్రతిమను ఇవ్వచ్చులే."

శిల్పంనేర్పినవా డాచార్యుడు. వేతన మే మీ పుచ్చుకోకుండా ఉచితంగా నేర్పి, గురుదక్షిణ కోరుకొనమని బలవంతపరిస్తే శిల్పాన్నికృతిగా ఇవ్వమన్నాడు. శిష్యుడు దారిద్ర్య వంశంనుంచి వచ్చినాడు. కాని సహజమైన ప్రతిభాదు లితనిలో ఉన్నవని గుర్తించి గురువు చేరదీశాడు. తత్కృతజ్ఞతకుగా తన ప్రథమశిల్పాన్నే అర్పిస్తానని వాగ్దానం చేసి వచ్చినాడు. కాని ఇప్పుడో...తనశిల్ప కళకు నమూనాలుగా ఉంటుందని త్రిపురైకసుందరిని, పద్మినిని వివాహమాడినాడు. ఆమె కేం తెలుసు గురువుతో ఈవాగ్దానం పూర్వమే చేశాడని. అతన్ని ప్రథమశిల్పాన్ని వాంఛించింది. ఆకళాపిపాసలో భౌతికలోకానికి సంబంధించినదంతా విస్మరించాడు ప్రియుడు. అడిగినదే తరువాయిగా పరేనని అంగీకరించాడు. మళ్లీ ఇవాళ గురువు వచ్చి జ్ఞాపకంచేసేదాకా ఈపూర్వవృత్తాంతమంతా విస్మరించాడు. శిల్పశాస్త్రమును తెలిపినవా డాచార్యుడు. శిల్పమునకు రూపము పొదుగునట్లు చేసినది ప్రేయసి. ఇద్దరూ ఒక వస్తువునే అభిలషించారు. చిత్రఫలకంమీద ప్రదర్శింపబడినట్టిది అన్నీ అతని మనసులో రివ్వున తిరుగుతున్నవి. ఈదీర్ఘాలోచన మాచి గురువు విస్మయ పేక్షితుడై "ఏమి టీమంతినం? ఏదీ సరిగా చూడనీ చిత్రాన్ని" అని సమీపించి, తేరిపార చూచి ముఖరేఖలను త్రిప్పినాడు. ధ్యానైకచక్షుష్కుడై శిష్యుడు శిల్పాన్ని పరీక్షిస్తున్నాడు.

"కైశికిబంధం మరీ జారిపోయిందే. కొంచెం సవరించాలి. పద్మాన్ని కొంచెం లోపలకు పెట్టాలి. చేతిని కొంచెం మెత్తాలి... పైట మరీదక్షిణపార్శ్వాన్ని అంతా కప్పివేస్తున్నది. సరియైన చిత్రంలో ఇలాగే ఉంటే సార్వజనీనంగా ఉండదు. నా అనుభవమది. ఫాలభాగాన అర్ధచంద్రాకృతితో తిలకం దిద్దకపోతే చక్కదనం బాగా రాణించదేమో?...ఏదో మంజులవాణ్ణి, పాతకాలపు ఆచారాల కలవాటుపడినవాణ్ణి. మారోజుల అభిప్రాయాలు చెప్పినాను. అంతే కాని మళ్లీ దీన్నంతా దిద్దమని కాదు...దిద్దితే మళ్లీ ఈచైతన్యం ఉండదేమోనన్నట్లు తోస్తుంది. గురువుపు వన్ని తెస్తున్నావు. ఇన్నాళ్లకి నా ఆదృష్టం ఫలించింది" అంటూ గురువు ఆసీనుడైనాడు. శిష్యుడుమాత్రం తదేకదీక్షతో కంటిపాపమూలంగానే అభినయం చేస్తున్నాడు. ప్రొద్దు పోయింది. గృహస్థోన్ముఖుడై గురువు లేచాడు. శిష్యు డనుసరించాడు. దారిలో విషాదగీతాలను మాత్రమే ఆలపించే కీచురాళ్లు ప్రణవస్మరణానుకరణాలు చేస్తున్నవి. నోటమాట లేవీ లేకుండా ఇద్దరూ నడవిచిత్రమైనట్లుతున్నారు. విద్యుత్తులు క్షణక్షణానికీ తొంగిచూస్తూ దారుచూపుతూ లాడుకొంటున్నవి. గురువుగారి ఇల్లు సమీపించింది. ప్రణామపురస్సరంగా సెలవుతీసికొని, శోకక నెరవేరుస్తానని ఒప్పందంచేసికొని, శిష్యుడు వెడలినాడు....

అంతే...మర్నాడుదయం గురువుగారు మరణించారని వార్త వెంటనే వచ్చింది. దహనాదికం యథావిధిగా జరిగింది. శిష్యుడు కన్నీటిబిందువులతో బూదిమిగిలిందాకా నిలిచిపోయినాడు...ప్రధానమైన శిల్పానికి అనుకరణగా గురువుగా రిచ్చిన సూచనల ప్రకారం రెండవప్రతిమను మొదలుపెట్టినాడు. మొదటి చిత్రాని కింకా మెరుగులు పూర్తికాలేదు. రెండవది పూర్తికాబోతున్నది. దైన్యరేఖలు తాండవించే ముఖంతో ప్రేయసి చెంతనే సాగిలబడిఉన్నది.

"అచిత్రం పూర్తికాకముందే దీని శేం. తొందర?"

"ఈసారి నీసహాయంలేకుండానే రెండవది చేయగలనో లేదో చూదామని."

"దానిని అనుకరించటమే గా ఇది. సహాయం లేకపోయిం దెప్పుడు?"

"మరి ఆప్రథమచిత్రాన్ని నాకు కానుకగా ఎప్పుడిస్తావో?"

"....."

"రేపు నాజన్మదినం. అప్పటికి తయారుచేసి ఇస్తే ఎంతో బాగుంటుంది...చాల్లెండి ఈ ఆలోచనలు. ఎవరికి తెలియవు ఈ వేషాలు."

"....."

"అదే నీ వద్దనటం. మీయెత్తులన్నీ నాకు తెలుసు. అచిత్రి మేమో చాలా బాగుంది. అంగుళాన్ని దాన్ని రెండవదానిలాగాచేసి చివరకు పూర్తిచేసి రేపే ఇవ్వాలి. అధ్యంగనంచేసికొని దేవిపూజచేసికొని, కుంకుమధారణం చేసికొనిరమ్మన్నాను...ఆలోచించుకోండి,అంతే వ్యవధి."

"రెండవదికూడా పూర్తికావాలి. ఎలానైనా ఓపికపట్టితే రేపుసాయంకాలానికి సమర్పిస్తాను నీవుకోరినకానుక."

"ఏమిటి మీ కాపట్టుదల?"

"ఏమీ లేదు. కాని ఒకటుంది..."

"....."

"నా స్మరణశక్తిని నిందించ నంటే చెప్తాను."

"ఇదొకటా పైగా. మీరు నిందించాలి గాని, నే నెప్పుడన్నా ఏమన్నా అన్నానా మిమ్మల్ని. ఆలోచించుకొని మాట్లాడండి."

"మహా అన్నావులే. ఎప్పుడూ నీవు నెపంనామీద వేయటమేగా."

"అవునులెండి. ఐతే పరేగాని చెప్పండి."

"సుకుసలం పీడేబప్పుడు నాప్రథమ శిల్పం..."

"ఎవరి కిస్తా నన్నారు?"

గురువుగారికే. పొరపాటున మరచిపోయినాను. ఆయన ఈమధ్యనే మరణించారు. తత్స్మృతికిగా ఆయన ఆరామంలో దాన్ని ప్రతిష్ఠించాలి. అందుకని నీవు కోరిశిల్పం రెండవదిగా అయ్యేటట్లు పూర్తి చేస్తాను. క్షమించాలి..."

ఆ మెముఖంలో సిగ్గు, విచారం, దైన్యం, భయం ఒక్కపారిగా ఆవృతాలైనవి. ఏమి చెప్పాలో తెలియలేదు. ఒకవైపు శిల్పాచార్యునికి వాగ్దాన మనతిక్రమణీయంగా కనపడుతున్నది. ఇంకొకవైపు శిల్పరాజ్ఞియైన తనకు చేసినవాగ్దానం. వా రిద్దరిలో ఎవరు ముఖ్యులు? ఆమె నిర్ణయించుకోలేకపోయింది. అతడూ అంతే, ఇద్దరూ మానవ్రతాధిష్ఠితులైనారు.

ఆరాత్రే జాగరణ జరిపి గురువుగారికి ప్రతిమను తయారుచేసి, ఉషోదయాత్పూర్వమే స్నాతుడై గురుపలారామంలో ప్రతిష్ఠించి వచ్చినాడు. ప్రేయసి పూజపాటకం చేసి రక్తాంచలంతో ఉన్న శ్వేతవస్త్రం ధరించి, పసిడిచాయకంచుకాన్ని తొడిగికొని, జారుసిగలో జపాకుసుమాలను ముడివికొని పతికి వందనంచేసింది. తదనంతరమందే పూర్తిగావించిన శిల్పప్రతిమ నామెకు నివేదించుకొన్నాడు. అతిశయమైన చిరునవ్వు తెచ్చుకొని, ప్రతిమకు రక్తోత్పల్లమైన కుంకుమను వలదింది. అయింట్లో ఇద్దరుస్త్రీ లున్నారనే భ్రాంతిని పరిసరప్రకృతి అంతా అవలంబించక తప్పిందికాదు.

కాని మెముఖంలో ఆనాకానాటికి కళ కొరతపడుతున్నదని భర్త గ్రహించాడు. ఆమెకు తెలియనీయకుండా ప్రతిమదగ్గర మోకరిల్లి తనతప్పు క్షమించవలసిందన్నట్లుగా నిత్యం జపించే వాడు. ఒకరోజున ప్రేయసికంటబడిం దీదృశ్యము. తుహిన జలంలాగా కన్నీరుతో త్రుళ్లిపడి అతనిచుబుకాన్ని ఉపస్పర్శించింది. చకితుడై లేచినాడు. ఆదర్శంగా తనచే చిత్రానికి కూర్చోపెట్టి చిత్రీయించటాని కధికారం మానుకుంటేనే యుక్తమంగా కన్పిస్తుందని తన అభిప్రాయంగా చెల్లడించింది. జీవరేఖలను గోరి ముగ్ధుడైపోవాలని యెంచిన శిల్పి,ఇతర ప్రకృతిదృశ్యాలను చిత్రించలేకనా ఈఅవస్థలో చిక్కింది,...కాని త్రిలోకసుందరిని చిత్రిస్తే ఆమెద్వారా తనపేరు శాశ్వతంగా ఉండిపోతుందని విశ్వసించినాడు పాపము.

# కథలుగాథలు

(2-వ పేజీ తరువాయి)

భారతదేశతత్వనేత్రత్తైన 'పిల్పే' ఋషి రచనలోనుండి గ్రహించినట్లు వ్రాశాడు. ఈ ఫ్రెంచిగ్రంథములో ఒక గొల్లభామ తలమీద పాలకుండ పెట్టుకుని సంతకు చేరుతూ, అపాలకు అమృతే తనకు లాభంనష్టే తాను సంపన్నురాలై అనుభవించే ఆనందాన్ని ఊహిస్తూ ఒక్కగంతు వేస్తుంది. అంతట ఆకుండ కిందపడి బద్దలై పాలు ఒలికిపోతాయి. దీని మాతృక అయిన అసలు పంచతంత్రంకథలో ఒక ముసలిబ్రాహ్మణుడు తాను సంపాదించిన సేలపిండి భాండమును తాను పరున్నచోటికి పైన ఒకమేకుకు తాలిస్తాడు. దేశంలో క్షామం కలిగినప్పుడు ఈ సేలపిండిని అమ్మితే తనకు అమితధనం వస్తుందనిన్నీ దానితో తానుపసులను గృహమును సంపాదిస్తాననీ, అంతట తనకు పెద్దకట్నమిచ్చి రంభలాంటిపిల్ల నిచ్చి పెళ్లిచేస్తారని తనకు పండులాంటి పిల్లవాడు పుడతాడనీ వాడు అల్లరిచేస్తూవుంటే పిల్లవాణ్ణి తీసుకుని వళ్లమని పెళ్లాన్ని పిలిచి చెప్పుతానన్నీ, అనిదలినిపించుకోకపోతే తనకు కోపంవచ్చి ఇలాగ ఒక్క తన్నుతన్నుతానన్నీ ఆసేలపిండికుండ నొక్కతన్ను తన్నులాడు. అది అతని నెత్తిమీద పడి పగిలిపోయి పిండి అంతా కిందామీదా పడుతుంది. లాఫాంటెయిన్ రచించిన గ్రంథములో ఇంకొక పంచతంత్రంకథ ఇది:—ఒక అడవిలో ఒకఅడవి పందికళేబరము, దానిదగ్గరలోనే ఎక్కుపెట్టివున్న విల్లు అంబులూ, వాటి పక్కను చచ్చిపడివున్న ఒకతేట కొనిశవమూ ఒకసక్కకు కనబడతాయి. ఈ అడవి పందికళేబరము తన కొకనెలకు సరిపోతుందనీ వేటగాని శరీర మొకవారమునకు సరిపోతుందనీ ఆలోచించి అప్పటికి ఆవింటివారిని రుచిచూద్దామని పేరాసగల ఆసక్కదానిని కొరుకుతుంది. అంతట ఆ విల్లంబులోని బాణం వచ్చి గుచ్చుకుని అది చస్తుంది.

క్రీ. శ. 753-774 మధ్య ప్రస్తుతపు ఇరాన్ దేశంలో బాగ్దాదుకు రాజధానిగా మహమ్మదీయరాజ్యాన్ని పరిపాలించిన కాలీఫ్ ఆల్మన్సూర్ కాలంలోనే పర్షియాభాషలో నుంచి "కలిలహ్, దిమ్నహ్" అనే పేరుతో పంచతంత్రకథలు అరబ్బీభాషలోకి అనువదింపబడినవి. ఆకాలంలోనే సిరియాదేశంలో "డమాస్కస్" నగరంకాపురస్తుడైన జాన్ అనే క్రైస్తవు డొకడు క్రైస్తవమతధర్మాన్ని బోధించే వుద్దేశ్యంతో బర్లాం జోసఫట్ అనే కథ నొకదానిని రచించాడు. ఈ కథ ప్రాచ్య పాశ్చాత్యభాషలలో చాలా ప్రసిద్ధిజెందినది. ఇందులో ఒకొక్క ధర్మాన్నీ నీతినీ బోధించడానికి ఒక్కకథ, ఉపాఖ్యానము, చెప్పబడింది. ఈ కథల మూలక లన్నీ చాలావరకు హిందూదేశపు కథలే. దీని కథానాయకుడైన జోసఫట్ రాజకుమారు డెవరో కాదు; పాశ్చాత్య గౌతమబుద్ధుడే! ఈ జోసఫట్ శబ్దము బోధిసత్వుని సేద్దబ్దాయొక్క యా పాంతర మే. గ్రీకు రోమక క్రైస్తవ మతసిద్ధాంతాలలో ఈ జోసఫట్ దేవాంశసంభూతుడైన మహాత్ముడుగా పరిగణింపబడుతున్నాడు. గ్రీకు క్రైస్తవులు ఆగస్టు 26 వ తేదీన ఈయన పుణ్యదినముగా పరిగణించి ఆరాధనలు జరుపుతారు. రోమకక్రైస్తవులు నవంబరు 27 వ తేదీ ఆయన పుణ్యదినముగా ఎంచి ఆరాధనలు చేస్తారు. ఎక్కడనో తూర్పున (హిందూదేశంలో) ఒకనాస్తికమతస్థాపనాచార్యుడు ఇలాగ ఒక క్రైస్తవమహాత్ముడుగా పరిణామం చెందడము ప్రపంచ మతచరిత్రలో అత్యంతాశ్చర్యకరమైన ఒక విశేషవిషయము.

(A History of Sanskrit Literature A. A. Macdonell M. A. P. & D. pp (368-370, 417-420)

ఇక తనశిల్పంలో స్త్రీ ఆకృతికి స్వస్తిచెప్తేనే కాని ప్రణయిసీప్రశాంతిదవదవము లభించదు. అతని కిది అంతా తెలుసు. పరేవని అంగీకరించి, ఆమెకు మోకరిల్లి తన శాస్త్రయించిన నిర్గభావాన్ని త్యజించినాడు పుణ్యమనిలేపుంచేత నరీకరించి కస్తూరికలతో తమిద్వారాలను బంధించివేసి, సమంద విహసితదృగంచలాలతో రాగమాలికలను పర్యాత్ర అలంకరింపజేసి, పూజాద్రవ్యయుక్తకరాబ్జాలతో దేవీప్రతాన్ని అనుష్ఠింపజేసి, అరుణమాల్యాలు అలంకారాలుగా ప్రవర్తిల్లుతుండగా, జపాకుసుమప్రసవం ధమిల్లంలోనుంచి తొంగిచూస్తు స్నిగ్ధను చేర్చుతుండగా, సర్వాంగశోభితయై, దేవి అనుగ్రహించింది. కాని అనుగ్రహం శిల్పత్యాగమైతేనే లభిస్తుంది. "క్రీతోస్మి తవభోభిః" అన్నాడు. శిలాప్రతిమకు కావలసిన అలంకరణాలన్ చేయటానికి మాత్రమే అనుజ్ఞ...శాంత్యుత్సాహంతో శిల్పి ప్రేయసిని శిలాప్రతిమను తోడుగా పెట్టుకొని కాలయాత్రలో లేలిపోయినాడు. లోకానికి మాత్రం అతడు శిల్పి అని తెలియదు. తెలియకపోతేనేం?

Edited, Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, No, 7 Thambu Chetty Steet, G. T., Madras.

# శంకలు-సమాధానాలు

(2-వ పేజీ తరువాయి)

ఇక పూజ్యమిత్రులైన శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రులవారి విషయము - శ్రీ శాస్త్రులవారితో నాకు ముప్పైయేళ్లుగా పరిచయ మున్నది. వారి భాషాసేవనుబట్టి వారి నొకగురుస్థానములో పెట్టుకొన్నాను. మొన్నటి జూలయి నెలలో మేము సుంటూరిలో కలుసుకొన్నప్పుడు మరల వేడితిని. ఎక్కడెక్కడనో పడిఉన్నవి. కొన్నిటిని కొన్నిపత్రికలలో ప్రకటించి ఉన్నాను. ఇలుచేరగానే వెతికి పంపుతామనిరి. అతరువాత రెండుజాబులు వ్రాసిని "భాషాయజ్ఞము"ను నేను ప్రచురించినతరువాత "కబుర్లు" సందర్భమునవారు నాప్రయత్నమునుగురించి ప్రస్తావించినారు. "పంపిస్తానన్నాను. పంపిస్తాను" అని వ్రాసినారు. దానిని చూచినతరువాత మరల జాబువ్రాసినాను. పంపిస్తారని నాకు విశ్వాస మున్నది.

## కావలసినదిపని; కబురులు కావు

అది అట్లా ఉండనివ్వండి. తెంపుశంకలకు సమాధానము చెప్పి విరమిస్తాను. అందు మొదటిది. "లక్ష" అనేనియమమేల అనేది. లక్ష అనేది పౌపచారికమని ఎవరైనా అనగోరవచ్చును. కాని, "లక్ష" కూర్చవలెననియే నా సంకల్పము. అన్నిసామెతే లన్నవా అంటే ఉన్నవనే నా విశ్వాసము. లక్ష కాదు, పదిలక్ష లుండవచ్చునని నా అన్వేషణములో క్షణక్షణమూ ఋజువౌతున్నది నాచిన్న ఆవరణములోనే ఏభైవేలు చేర్చుకోగలిగినప్పుడు మహాంధ్రలోకములోని సామెతలకు "లక్ష" నియమముపెట్టుకొనడము అతిసాహస మని ఎవ్వరూ తలచరుగదా అనే ధైర్యముతో అట్లు ప్రకటించినాను. తలిస్తే అది నాతప్పు కాదు. వారి ధైర్యలోపము. అట్టి సంఖ్యాబాహుళ్యములో "నిఖారసు" అయిన సామెతలు మాత్రము చేరవేమో అని మరి ఒకశంక. అట్టి శంకగలవారి కొక్కటే సమాధానము. "నిఖారసు" అంటే అచ్చ తెనుగు పలుకుబడి, అచ్చతెనుగువారి నోళ్లనుండి నిత్యమూ ప్రస్తారశీలమున వచ్చి తాత్కాలికప్రయోజనములు నిర్వర్తించుకొన్న, సత్యగర్భితమైన, అనుభవసారములను తెలియజేసే, లేక ఉపదేశము చేసే ఒక ఉపమానాద్యలంకారసహితమైన చిక్కనివాక్యము అని ఒక కొండగుర్తు నిర్వచనము నేర్పాటు చేసుకొన్నాను. కాని, ఈ నిర్వచనము చాలగు. సామెతల తత్త్వము చాలా తరచవలసి ఉన్నది. "నిఖారసు" సామెతనుగురించి నా గ్రంథమును ప్రకటించినప్పుడు పీఠికలో ప్రసంగిస్తాను. "లక్ష" అనేపదము శాలను ననుసరించి, దేశము ననుసరించి, సంకల్పము ననుసరించి, పాత్రత ననుసరించి, ఇంకా ఎన్నిటినో అనుసరించి సంపూర్ణమనేలర్థము గల దానినిగా స్వీకరించవలసిన దని మనవి "లక్ష" అనేది ఒకమితి. అనంతములో ఒక అడ్డగీటు. ఇది నేను పెట్టుకొన్నగీటు. ఇతరులు వేడుగాని, రేపుగాని, మరికొన్నిగీటులను పెట్టుకొనవచ్చును. కావలసినది పని, కబురులు కావు. చాలామంది నా కింతవరకూ సాయము చేసినారు. వారి కందరికీ కృతజ్ఞుడను. వారివలెనే ఇంకా ఇతరాంధ్రభాషాభిమానులు సాయపడ ప్రార్థిస్తున్నాను నాకు సాయపడినవారిపేళ్ల నన్నిటినీ గ్రంథప్రకటన సమయములో పీఠికలో పొందుపరతును.

## గర్భస్రావము

పెద్దజ్వరము, ప్రసవము, తరువాత కేశములు ఎటుల మాడిపోవునో అటులనే గర్భస్రావము వెనుకకూడ రాలిపోవును. కొద్దిజబ్బుచేసిన తరువాతకూడ జుట్టు రాలిపోవును. జబ్బుతో దినులు ప్రారంభించిన ఎక్కువగా రాలిపోవును. కొన్ని విపరీతపరిస్థితులలో అమితముగా రాలిపోవుచున్నను, కేశవర్ధినితో అట్లు రాలుట మాన్పుకొనుడు.

జుట్టు రాలుట హాని రమైనది. కాని అది తప్పని విధికాదు. ఎందువల్ల నగానాని నివారించుటకు కేశవర్ధిని కలదు. జబ్బు సమయములలో కేశవర్ధినితో మీ జట్టును రాలకుండ రక్షించుకొనుడు. ౧

# కేశవర్ధిని

యిప్పుడే కేశవర్ధిని తెప్పించి మీ శిరోజములను జాగ్రత్తపర్చుకొని, సౌందర్యమును పొందుడు.

| | | |
|---|---|---|
| కేశవర్ధిని | అణాలు | 0-12-0 |
| కేశవర్ధిని షాంపూ | ,, | 0-12-0 |
| కేశవర్ధిని క్రీం | రూ. | 1- 0-0 |

ప్యాకింగు పోస్టేజి అధికము.

వర్తకులందరివద్దను దొరకును లేక

సౌత్ యిండియా కెమికల్సు,

158, తిరువెంకటస్వామి రోడ్డు, ఆర్. యస్. పురము కోయంబత్తూరు.

## యౌవనము

మలబద్ధకము, స్వప్నస్ఖలితము వీటికి మందన ముంజరిమాత్రలు శీఘ్రమైన ఔషధం. ధాతుపుష్టివృద్ధిపరచి ఉత్సాహంకలుగ్గుచును. డబ్బీ రూ 1 మనియార్డరు ఫార్జీ, 184 బైబజారు, బ్రాంచు తెలుగు పేరుల:—దేవలక్ష్మీ అండు కో. కాకినాడ:—లక్ష్మీనారాయణ అండ్ కో, మెయిన్‌రోడ్డు. రాజమండ్రి:—శ్రీనివాస మెడికల్ స్టోర్సు పార్కురోడ్. కొండాపుర:—నేటివు డ్రగ్గిస్టు పాలకులు. బుర్జారి:—ఇ. యస్. కృష్ణయ్య, కంట్రోలరు. తిరుపతి—త్రిలింగ మెడికల్ స్టోర్సు, గాంధీరోడ్డు. కిరణకొండ—గట్టు వారాయణప్ప అండ్ సన్సు

## సులభమార్గము

దగ్గు,ఆయాసము నివారించుకొనుటకు




శ్రీ రసముద్రం ఫార్మసీ,
రాజమహేంద్రవరము.

## అత్యద్భుత జ్యోతిషము

ఒక అచ్చాఫీసుపుస్తకంలోయి హస్తరేఖలు స్పష్టముగా కనబడునట్లు 2 అరచేతిముద్రలు పంపినచో జనన తేదీ, లగ్నము, రాశి, అంశ, దశాశేషములు సరిగా వ్రాసి 12 భావఫలములు అనగా తన్వాది 24 ఫలములకు రు 8-6-0 లు అగును. అందుకు అడ్వాన్సు రు. 4/ ముందు పంపవలెను. వెంటనే జనన తేది వగయిరాలు కనిపెట్టి దాఖలాకారకు 4 లేక 5 ఫలములు నుండు పంపబడును. అవి వచ్చిన కిమ్మట 24 ఫలములు వ్రాసి కొదురు రు 4-6-0 లకు వి. పి. గా పంపబడును. హస్త రేఖలతోబాటు యించుమించుగా ప్రస్తుతపు వయస్సు గూడ పంపవలెను. హస్తరేఖలుస్పష్టముగా పంపనివారు మా గ్రామానికు పిలువబడుదురు.

ఆకెళ్ల వెంకటశాస్త్రి,

గోపాలపురము & పోస్టు, (వయా) తణుకు, ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే, తూ॥గో॥ జిల్లా

## శాస్త్రీయమైన ఔషధములు.

శాస్త్రీయముగ తయారుకాబడిన ఔషధములు ఎట్టివ్యాధినైనను నివారణచేయగలవు. అట్టిశాస్త్రీయ ఔషధములను మిగుల శ్రద్ధతో తయారుచేయుచు ఆంధ్రుల ఆదరాభిమానముల బడయుచున్న సంస్థ

వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము,
చింతలూరు.

ఆలమూరుపోస్టు, తూర్పు గోదావరిజిల్లా.

ఆంధ్రదేశమందలి ముఖ్యపట్టణములలో 30 బ్రాంచీలు గలవు. కేటలాగు ఉచితము.

"నా కుమార్తె సౌ॥ దాక్షాయని, 20 సం॥ముల వయస్సుగలది. గత రెండు సం॥లనుండి క్షయతో బాధపడుచుండెను. 103 డిగ్రీల జ్వరముండెడిది. మద్రాసు, త్యాగరాయనగర్, నాగేశ్వరరావురోడ్డు నందున్న కల్ప పండిట్ ఇ. శ్రీనివాసాచారిగారి కల్పచికిత్స పొందినతర్వాత దాదాపు గత రెండుమాసాలనుండి ఆమెకు జ్వరము రావటముపోయి, ఆరోగ్యంకూడా బాగుపడింది.

(సం.) కె. ఎం. రంగయ్యచెట్టి, ప్రొప్రయిటర్,
12-10-43. అన్నూర్ భాస్ బనవత్, అన్నూర్.

బాబులు యింగ్లీషులో వ్రాయవలెను.

## మీ టైర్లు దీర్ఘకాలం మనేటట్లు చేయటానికి—



త్రుప్పుపట్టినట్టిగాని, పాడైనట్టిగాని రిమ్ములు టైరు బీడులను పాడుచేయును. త్రుప్పుపట్టిన రిమ్ములను తీగకుంచెతో శుభ్రపర్చి రంగువేయండి. చెడిపోయిన రిమ్ములను సరిచేయండి. సరియైన లివర్ల నుపయోగించండి. లాంకింగురింగులు, స్ప్లిట్ ఫ్లాంజులు సరిగా నుండునట్లు చూడుడు. స్ప్లిట్‌ఫ్లాంజులతో రిమ్ముల కమర్చబడిన కవర్లను చూడుడు; సందులవద్దను, లోపలి అంచులను రేడియసి గు చేయుటవల్ల టైరు బీడులు పాడుకాకుండా చేయవచ్చును. No. 22

MICHELIN

దిగుమతి చేయబడిన మేలురకము టైరు

ఇంకను దొరకును!

MICHELIN TYRE (INDIA) LTD.,